నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
బుధవారం | మే 08, 2024 | www.navatelangana.com

ఓరుగల్లు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

నవతెలంగాణ - రాయపర్తి

పార్లమెంటు ఎన్నికల్లో ఓరుగల్లు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కేశవాపురం, ఎర్రకుంటా తండా, జింకురాం తండా, గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల నేపత్యంలో ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యేకు పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులకు, ప్రజలకు చేసిందేమి లేదని తెలిపారు. గత ఎన్నికల సమయంలో బీజేపీ నిరుద్యోగులకు ఉద్యోగాలకు ఇస్తామని హామీ ఇచ్చి నేటి వరకు కల్పించలేదన్నారు. రాష్ట్రంలో



కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఐదు గ్యారంటీలను అమలు చేశామన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారని, అదే విధంగా పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని తుంగలో తొక్కినట్టే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీకి చరమగీతం పాడాలని ఉపోద్ఘాటించారు. వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు అమ్మ నాయక్, మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, ముద్రబోయిన వెంకన్న, గోవర్ధన్ రెడ్డి, నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఈవీఎంల రెండవ అదనపు సప్లమెంటరీ రాండమైజేషన్

రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణవీర్ చంద్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో జిల్లా వేర్ హౌస్ లో ఉన్న ఆదనపు ఈవీఎంల రెండవ సప్లమెంటరీ రాండ మైజేషన్ మంగళవారం కలెక్టరేట్ విసి హల్ లో రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య నిర్వహించారు. లోకసభ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని స్టేషన్ ఘన్పూర్ అసంబ్లీ సెగ్మెంట్‌కు 14 బ్యాలెట్ యూ నిట్లు, 50 కంట్రోల్ యూనిట్లు 10 వివి ప్యాట్‌లు, పాలకుర్తి అసంబ్లీ సెగ్మెంట్ కు 12 బ్యాలెట్ యూ నిట్లు, 50 కంట్రోల్ యూనిట్లు 8 వివి ప్యాట్ లను ఈ ఎం ఎస్ వారు రూపోందించిన సాఫ్ట్ వేర్ నుక్ వినియోగిస్తూ ఆన్లైన్ ద్వారా కేటాంయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జి. సంధ్యారాణి, రాధిక గుప్తా, ఎన్నికల పర్యవేక్షకులు విశ్వనా రాయణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇవి శ్రీనివాస్, అమరెందర్ రెడ్డి, ఇండ్ల నాగేశ్వ రరావు, తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాల సామాగ్రి పరిశీలన

నవతెలంగాణ-వరంగల్

పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సామగ్రి తగినంతగా ఉండేలా చూడాలని ఏఆర్ఓ, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని ఇండోర్ స్టేడి యంలో పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉంచిన ఎన్నికల సామాగ్రిని ఏఆర్ఓ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏఆర్ఓ మాట్లాడుతూ వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలో 230 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వీటికి సరిపడా స్టేషనరీ తో పాటు కొంత అదనపు స్టేషనరీ కూడా అందుబాటులో ఉంచాలని ఎన్నికల స్టేషనరీ నోడల్ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్టేషనరీ నోడల్ అధికారి విజయ లక్ష్మి, సూపరింటెండెంట్ బాకం సంతోష్, సీనియర్ అసిస్టెంట్ సూర్య నారాయణ స్టేడియం సిబ్బంది రవి, తదితరులు పాల్గొన్నారు.




ఓటు హక్కు సామాజిక బాధ్యత

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఓటు హక్కును సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరు ఓటు వేయాలని సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కోన్ రెడ్డి మల్లారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం దేశాయిపేట లోని సీకేఎం కళాశాల మైదానంలో ఉదయం వాకర్ అసోసియేషన్ సభ్యులను మహిళలను యువకులను కలిసి ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాలలో ఓటింగ్ శాతం తగ్గడం బాధా కరమన్నారు. మంచి ప్రభుత్వాన్ని మంచి నాయకున్ని ఎన్నుకునేందుకు ఓటు ఒక ఆయుధం అన్నారు. కార్యక్రమంలో నిమ్మకాయల సదానందం, నన్నపు సంజీవరావు, నరసింహ రాములు, రాజమౌళి, జోగి రెడ్డి, మధుసూదన్, వెంకట మల్లు, వెంకటేశ్వర రావు, రాజేంద్ర ప్రసాద్, మోహన్, ధర్మారెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

జోరుగా కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం


నవతెలంగాణ - పర్వతగిరి



మండలంలోని బూరుగుమల్లలో మంగళవారం మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యం లో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్ళి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల అమలు గురించి ప్రజలకు వివరించారు. వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. అలాగే మండలం లోని ఏనుగల్,చింతనెక్కొండ,శ్రీనగర్, కల్లెడ, మంగ్యా తండా, చౌటపల్లి, కొంక పాక, బూరుగు మల్ల, పర్వతగిరి గ్రామాల్లో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాసాని యాకూబ్, సువర్ణ, యాకూబ్ పాషా, గడ్డం జనార్ధన్, అక్బర్ పాషా, బొక్కల ప్రమోద్, సుజాత, రామారావు, వెంకట రత్నం పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కే టిపిఎస్ మద్దతు

నవతెలంగాణ - పర్వతగిరి



ఈ నెల 13 న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు టీపీఎస్ రాష్ట్ర బాధ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వటంతో పాటు విస్తృతంగా ప్రచారం చేయాలని తీర్మానించిన కాపీని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రతినిధిలు మంగళవారం గాంధీభవన్‌లో అందుబాటులో ఉన్న సీనియర్ ఉపాధ్యక్షులు టి కుమార్ రావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతరాజు లాలయ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫారంద స్వామి పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించండి

ఇండియా కూటమి అభ్యర్థి బలరాం నాయక్ ని గెలిపించండి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య

నవతెలంగాణ -నర్సంపేట

మతోన్మాద బీజేపీని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థి బలరాం నాయక్ ను గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య కోరారు. మంగళవారం పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 'బీజేపీ బంధీఖాన నుండి దేశాన్ని విముక్తి చేద్దాం' అనే పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ పది సంవత్సరాల కాలం దేశం లో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించిందన్నారు.

బీజేపీ అధికారంలోకి రాకముందు రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తానని ఎంఎస్పీ ఇస్తానని, నిరుద్యోగులకు ప్రతి యేటా రెండు కోట్ల ఉద్యోగాలను కల్పిస్తానని హామీలు ఇచ్చిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుతానని విదేశాలలో ఉన్న నల్లధనాన్ని వెలికి తీసి భారత దేశంలోని ప్రతి పేదోడికి రూ. 15 లక్షలు బ్యాంకు అకౌంట్లో జమ చేస్తానని చెప్పిన ప్రధాని మోడీ దేశంలో అవినీతి లేకుండా చూస్తానని వాగ్దానాలు చేశాడని గుర్తు చేశారు. ఈ పది యేండ్ల కాలంలో విదేశాలలో ఉన్న నల్లధనాన్ని వెలికి తెచ్చింది లేదు, ఖాతాలో జమ చేసింది లేదన్నారు. ఇప్పటి వరకు రూ. 20 కోట్ల ఉద్యోగాలు కల్పించాల్సిన బీజేపీ ప్రభుత్వం వేలాది ఉద్యోగాలు కూడా కల్పించలేకపోయిందని అన్నారు. వ్యవసాయ రంగానికి చేయూతనియాల్సింది పోయి కార్పొరేటీకరణ చేయడం కోసం మూడు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొస్తే దానికి వ్యతిరేకంగా రైతులు యేడాది పాటు పోరాటం చేశారని, రూ.750 మందికిపైగా రైతులు ప్రాణత్యాగం చేశాన్నారు. వేలాది మంది రైతులు ఉద్యమాలు చేస్తే పట్టించుకున్న పాపాన పోలేదు అన్నారు. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ ల గా విభజించి యాజమాన్యాలకు కార్పొరేట్ శక్తులకు దోపిడీ చేసే విధంగా చట్టాలు మార్చిన చరిత్ర బీజేపీ కే దక్కిందన్నారు. ప్రజాస్వామ్య బద్దంగా వివిధ రాష్ట్రాలలో ఎన్నికైన ప్రాంతీయ పార్టీలను విచ్ఛిన్నం చేసే విధంగా ప్రయత్నాలు చేసి ఆ రాష్ట్రాలలో అధికారానికి రావడానికి బీజేపీ కుట్రలు చేసిందని విమర్శించారు. ఆవు పేర మీద, గోమాంసం పేరు మీద మూక దాడులు విపరీతంగా బీజేపీ పాలనలో పెరిగాయని ఇందుకు అక్కళాక్ నిదర్శనం అన్నారు. బీజేపీ పరిపాలనను ప్రశ్నించే ప్రతిపక్ష పార్టీల నాయకులపై ఈడీ, సీబీఐ, ఐటీ దాడులు చేయించి అక్రమంగా కేసులు బనాయించి జైల్లోకి నెట్టేస్తుందని దుయ్యబట్టారు. ప్రశ్నించిన మేధావులని గొంతు నొక్కుతూ దబోల్కర్ పన్సారే, గౌరీ లంకేష్ వంటి వారిని బీజేపీ అనుబంధ సంఘాలు హత్య చేయించాయన్నారు. మహిళల మీద అఘాయిత్యాలు హత్యలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలుగా ఉండాల్సిన లౌకికతత్వం ,ఫెడరలిజం మీద విపరీతమైన దాడులు చేస్తుందన్నారు. ఈసారి మరోసారి బీజేపీ అధికారం ఇస్తే భారత రాజ్యాంగాన్ని మార్చేస్తామని బహిరంగంగా ప్రకటనలు చేస్తూ తీరని ద్రోహం చేయాలని కుట్రపూరిత ఆలోచనలో ఉన్నారన్నారు. విద్య, వైద్యం ప్రైవేటుపరం అయ్యాయని



అన్నారు. రైల్వేలు ,నౌకాశ్రయాలు విమానయానాలు బ్యాంకింగ్ రంగం ఒక్కటేమిటి అన్ని రంగాలు ప్రయివేటీకరణ చేస్తున్నారని అన్నారు. వామపక్షాల పోరాటాల వల్ల వచ్చినటువంటి జాతీయ ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తూ బడ్జెట్ లో కోతలు విధిస్తూ దాన్ని కూలీలకు పనిదినాలు లేకుండా చేస్తుందన్నారు. రేపు జరగబోయే పార్లమెంటరీ ఎన్నికల్లో ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులు పాలు చేస్తూ విచ్చలవిడిగా పాలన చేస్తున్నటువంటి భారతీయ జనతా పార్టీకి బుద్ధి చెప్పే విధంగా ప్రజలందరూ వామపక్ష పార్టీలు బలపరిచిన ఇండియా కూటమి అభ్యర్థి బలరాం నాయక్ ను గెలిపించేలా కృషి చేయాలని కోరారు. కులాల పేరు, మతాల పేరిట రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ మనువాదాన్ని తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నటువంటి బీజేపీ ని ఓడించి భారత రాజ్యాంగాన్ని మనువాదుల చేతుల నుండి కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీని ఓడించడానికి కార్యకర్తలందరూ గ్రామ గ్రామాన తిరిగి ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు, కొరబోయిన కుమారస్వామి, భూక్య సమ్మయ్య, జిల్లా కమిటీ సభ్యులు నమిండ్ల స్వామి, ముంజాల సాయిలు, హన్మకొండ శ్రీధర్, అనంతగిరి రవి తదితరులు పాల్గొన్నారు.

నరేంద్ర మోడీని నమ్మడానికి ఎవరు సిద్ధంగా లేరు

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మూడు వాగ్దానాలకు ముచ్చటగా హామీ ఇచ్చిన సీఎం

నవతెలంగాణ-వరంగల్

నరేంద్ర మోడీని నమ్మడానికి ఎవరు సిద్ధంగా లేరని, వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను లక్ష మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి అన్నారు. ఉరుములు మెరుపులతో వర్షం పడటం వల్ల రెండున్నర గంటల పాటు రోడ్ షో ఆలస్యం అయినది. వరంగల్ పోచం మైదానం లోని రోడ్ షో మంత్రి కొండ సురేఖ అధ్యక్షత వహించారు. రోడ్ షోకు హాజరై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పదేళ్ల పాలనలో కెసిఆర్ వరంగల్ అభివృద్ధికి చేసింది ఏమీ లేదన్నారు. అండర్ డ్రైనేజ్, అవుటర్ రింగ్ రోడ్, టెక్స్టైల్ పార్క్ ఎటువంటి అభివృద్ధి చేయలేదన్నారు.ఎంతోమందిని తొక్కు కుంటూ వచ్చిన ఎవరో దిగిపోతానంటే దిగిపో తానా అని అన్నారు. ఆడబిడ్డలకు బాధ్యత నేనే తీసు కుంటా రూ. 500 లకే, గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇస్తు న్నామని అన్నారు. కెసిఆర్ ఇంటినిండా ఉద్యోగాలు ఇచ్చుకున్నాడు కానీ నేను నిరుద్యోగులకు 30 వేల ఉద్యోగాలు ఇచ్చానన్నారు. 40 ఏళ్ల అనుభవం ఉన్న కెసిఆర్ గాడిదల కాయడానికా ప్రతిపక్ష నాయకుడిగా ఉండి పలు సూచనలు చేయాల్సింది పోయి బీఆర్ ఎస్, బీజేపీ ఒక్కటై దొంగ దెబ్బ తీయడానికి కుట్రలు పన్నుతున్నారని అన్నారు. బీజేపీ పాలనలో కాజీపేట రైల్వే కోచ్, బ య్యారం, ఉక్కు పరిశ్రమ, ఎయిర్పోర్ట్ అభివృద్ధి చేయలేదన్నారు. రైతు భరోసా ను అడ్డుకుంటున్నారని అన్నారు. సరిగ్గా 5 నెలల్లో 18 గంటలు పని చేసి పది ఏండ్ల కాలం లో జరిగిన విధ్వంసమును సరి చేస్తున్నాన ని అన్నారు. మాదిగల రిజర్వేషన్ ఉప కులాలకు ఏబిసిడిలు వర్గీకరణ ఏర్పడాలంటే ఢిల్లీలో కడి యం కావ్య ని గెలిపించాలన్నారు. బీజేపీ అభ్యర్థి అనకొండ కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ను



ఓడించాలని బీఆర్ఎస్ లో ఉన్న అరురీ రమేష్‌ను , బీజేపీ లోకి పంపించారని అన్నారు. మోడీకి కర్రు కాల్చి వాత పెట్టాలన్నారు. మోడీని నమ్మడానికి ఎవరు సిద్ధంగా లేరు అని అన్నారు.. కొండ సురేఖ కోటి రూపాయలు వెంకటేశ్వర స్వామి టెంపుల్‌కు కోటి రూపాయలను సిబిసి చర్చ్ అభివృద్ధికి, కోటి రూపాయల దర్గా అభివృద్ధికి మంజూరు చేయాలని అనగానే సీఎం రేవంత్ రెడ్డి తప్పకుండా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య మాట్లాడుతూ చారిత్రక నేపథ్యం ఉన్న వరంగల్ ను ఆరు ముక్కలుగా చేసిన పాపం వట్టిగా పోలేదన్నారు. కేసీఆర్ అండర్ డ్రైనేజ్ యువతకు ఉపాధి కల్పించ లేదన్నారు. బీఆర్ఎస్ బిజెపి ఒక్కటే అని అన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేస్తా అంటున్న బీజేపీని బొంద పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, కడియం శ్రీహరి, మేయర్ గుండు సుధారాణి, కొండ మురళి, దయాసాగర్, మహ మ్మద్ అయబ్,గోపాల నవీన్ రాజ్ తదితులు పాల్గొన్నారు.

సుధీర్ గెలుపు కోరుతూ బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-కాశిబుగ్గ

బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ గెలుపు కోరుతూ మంగళవారం బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఎన్టీఆర్ నగర్ లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొత్తపల్లి యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేది బీఆర్ఎస్ మాత్రమేనని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అమలు కానీ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీని, మతతత్వ బిజెపి పార్టీని చిత్తుగా ఓడించి బీఆర్ఎస్ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పొడిశెట్టి అశోక చారి, బొల్లె సాంబయ్య, ఆకుల రవీందర్, పల్లెపాటి రమేష్ రెడ్డి, నాయిని కష్ణ, ఆకుల వనజ, ఎండి యాకూబి, అన్నపూర్ణ, రాజమణి, లక్ష్మి, వసంత, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

దేశాయిపేటలో...

గ్రేటర్ వరంగల్ 12వ డివిజన్ దేశాయిపేటలో బూత్ కమిటీ కన్వీనర్ అయిత మధు శ్రావణ్ ఆధ్వర్యంలో భారాస అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ గెలుపు కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంచి భారాస అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సురేష్, అనిత, విష్ణుప్రియ, తదితరులు పాల్గొన్నారు.

40వ డివిజన్ లో...

గ్రేటర్ వరంగల్ 40వ డివిజన్ లో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పూజారి విజయ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ గెలుపు కోరుతూ



ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ మరుపల్లి రవి గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వనం కుమార్, కోరే కష్ణ, అంకం దేవానంద్, రవి, గౌతమ్, చంద్రకళ, రాజన్ బాబు, సాంబయ్య రంజిత్, వెంకటేశ్వర్లు, నవీన్, రాజేందర్, మల్లేశం, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : వరంగల్ పార్లమెంట్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్‌ను అధిక మెజారిటీ తో గెలిపించాలని కోరుతూ మండలం లోని అన్నారం షరీఫ్ గ్రామంలో మంగళవారం స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు షబ్బీర్, నాయకులు జడల కష్ణ,బూర యాకయ్య,రామసాని మధు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-ఖానాపురం

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండడంతో మండలంలో బీఆర్ఎస్ ప్రచారంలో దూకుడు పెంచింది. పార్టీ అభ్యర్థి మాలోతు కవిత గెలుపు కోరుతూ.. మండల కేంద్రంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలను, ఎఫ్‌సి ఐ గోదాంలో పనిచేస్తున్న హమాలీలను నాయకులు ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మాట్లాడుతూ... రైతుబంధు ఇవ్వని కాంగ్రెస్ పార్టీ కెసిఆర్ గర్జించడంతో రైతుల ఖాతాలలో రైతుబంధు జమ అవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీ పథకాలు గ్రామాలలో ప్రజలకు అందాలంటే ప్రతిపక్షంలో ప్రశ్నించే గొంతుకగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఉండాలని అన్నారు. అభివృద్ధిని ఆకాంక్షిస్తూ.. రైతుల గోస తెలిసిన బీఆర్ఎస్ అభ్యర్థి మాలోతు కవితను ఆదరించాలని అన్నారు. 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మేడిద కుమార్, మాజీ ఎంపీటీసీ బోడ పూలు నాయక్, పార్టీ బాధ్యులు నామాల రవి,కుంచం



వెంకన్న, కందుల వెంకన్న, కొండల్, కందుల శ్రీనివాస్, బరిగెల వీరన్న, ఆడెపు సదయ్య, కొత్తూరు రవి, రమేష్, గంగాపురం హరీష్, తదితరులు పాల్గొన్నారు



చేతికందిన పంట నోటి కందకుండా దగ్ధం

ఈదురు గాలులకు కాలి బూడిదైన మొక్కజొన్న పంట.

10 లక్షల విలువ గల డ్రిప్ పైపులు అగ్నికి అహుతి

నవతెలంగాణ-సంగెం

ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికందే సమయంలో మంగళవారం వచ్చిన ఈదురుగాలులకు అగ్నికి ఆహుతై కాలిపోయిన ఘటన కాట్రపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. మంగళవారం మూడు నాలుగు గంటల ప్రాంతంలో వీచిన ఈదురు గాలులకు మొక్కజొన్న పంట నిప్పు అంటుకొని దాదాపు 20 ఎకరాల వరకు చేతి కందిన పంట ఖాళీ బూడిదైపోయింది. నేల మీద నీటి పారకానికి వేసి ఉన్న డ్రిప్ పైపులు 10 ఎకరాలలో పనికిరాకుండా కాలిపోయాయి. పంట విలువ దాదాపు పది లక్షలు ఉంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కాట్రపల్లి గ్రామానికి చెందిన రైతులు మేకల దూడయ్య, చొల్లేటి లక్ష్మారెడ్డి, చింతిరెడ్డి తిరుపతిరెడ్డి లకు చెందిన మొక్కజొన్న పంట కాలి బూడిదయింది. కర్ర రాజిరెడ్డి, చింతిరెడ్డి మాధవరెడ్డి, మరికొంతమంది రైతులు నీటి పారకానికని వేసుకున్న 10 లక్షల విలువ గల డ్రిప్ పైపులు సైతం ఖాళీ బూడిదయ్యాయి. ఈ సంఘటనతో బాధిత రైతులు కన్నీటి పర్యంతమయ్యారు.

బాధిత రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలి

మంగళవారం అనుకోకుండా వచ్చిన ఈదురు గాలుల వల్ల నిప్పంటుకొని మొక్కజొన్న పంట, డ్రిప్ పైపులు దహనమైన సంఘటనలో బాధిత రైతులను గుర్తించి, ప్రభుత్వం నుండి వెంటనే నష్టపరిహారం అందే విధంగా చూడాలి.

-గ్రామ మాజీ సర్పంచ్ పులుగు సాగర్ రెడ్డి

జర్నలిస్టును బెదిరించిన వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ - పర్వతగిరి

మండలంలోని దౌలత్ నగర్ గ్రామ పంచాయతీ పరిధిలో సోమ వారం అర్ధరాత్రి స్థానిక పరమేశ్వర రైస్ మిల్లు యజమాని గడుదాసు చంద్రశేఖర్ అక్రమంగా, అనుమతి లేకుండా చెరువు మట్టిని తరలిస్తున్నాడు. అయితే స్థానిక గిరిజనులు డయల్ -100కి సమాచారం ఇవ్వగా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అనుమతి లేకుండా ఇష్టారాజ్యంగా రాత్రి వేళ చెరువు మట్టిని తరలిస్తున్న పొక్లెయినర్, లారీలు, ఇతర వాహనాలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అయితే దౌలత్ నగర్ గ్రామానికి చెందిన ఓ దినపత్రిక విలేకరి గడ్డం రాజశేఖర్ ఏ కర్ణాకర్ తన విధి నిర్వహణలో భాగంగా అక్కడి వెళ్లి జరిగిన సంఘటనను కవరేజ్ చేశారు. కాగా అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకోవడంతో కోపోద్రిక్తుడైన సదరు యజమాని, పరమేశ్వర రైస్ మిల్లు కార్మికులు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కూలీలతో కలిసి మంగళవారం ఉదయం విలేకరి ఇంటిపై దౌర్జన్యానికి పాల్పడ్డారు. ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తూ, నోటికి వచ్చినట్లు దుర్భాషలాడుతూ , నీ అంతు చూస్తానని హెచ్చరించారు. విధి నిర్వహణలో ఉన్న విలేకరి ఇంటిపై దౌర్జన్యానికి పాల్పడడం సరికాదని స్థానికులు చెబుతున్నా వినకుండా, మీ కుటుంబ సభ్యుల అంతు చూస్తానని హెచ్చరించాడు. ఇదే విషయంపై మనం దినపత్రిక విలేకరి గడ్డం రాజశేఖర్ ఏకర్ణాకర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేపట్టి తనకు, తన కుటుంబ సభ్యులకు పరమేశ్వర రైస్ మిల్లు యజమాని గడుదాసు చంద్రశేఖర్ వల్ల ప్రాణ హాని ఉందని తెలియజేశారు. వెంటనే పోలీసులు స్పందించి అక్రమ దందాకు పాల్పడుతున్న చంద్రశేఖర్ పై కేసు నమోదు చేసి తమకు,తమ కుటుంబ సభ్యులకు ప్రాణ రక్షణ కల్పించాలని కోరారు. అయితే విధి నిర్వహణలో ఉన్న విలేకరి ఇంటిపై దౌర్జన్యాలకు పాల్పడం, చంపుతామని బెదిరింపులకు గురి చేయడం పత్రికా స్వేచ్ఛను హరించడమేనని స్థానిక మండల విలేకరులు పేర్కొన్నారు. పోలీసులు ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని బెదిరింపులకు పాల్పడుతున్న చంద్రశేఖర్ పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఘనంగా అల్లూరి వర్ధంతి

నవతెలంగాణ - పర్వతగిరి



మండల కేంద్రంలో దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం అల్లూరి సీతారామరాజు 100 వ. వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి దళిత ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు వర్ధంతి. జయంతి కార్యక్రమాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించకపోవడం ఇది ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటుగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ కట్ట వీరభద్రయ్య, అంబేద్కర్ ఫెలో షిప్ అవార్డు గ్రహీత బిర్రు కుమారస్వామి, గీత కార్మిక సంక్షేమ సంఘం పర్వతగిరి మండల కన్వీనర్ దొమ్మటి వీరస్వామి, మాదిగ బహుజన మండల కన్వీనర్ దుబారా సురేందర్ తదితరులు పాల్గొన్నారు.


నిజాయితీపరులను గెలిపించి దేశాభివృద్ధికి తోడ్పడండి

- వినియోగదారుల సంఘాల సమైక్య పిలుపు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని నిజాయితీపరులను గెలిపించి దేశ అభివృద్ధికి తోడ్పడాలని వినియోగదారుల సంఘాల సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఠాగూర్ రతన్ సింగ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో వినియోగదారుల సంఘాల సమైక్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన ఓటింగ్ శాతాన్ని పెంచే ఓటర్ చైతన్య కరపత్రాన్ని రతన్ సింగ్ ఆవిష్కరించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలలో చాలామంది ఓటర్లు ఓటు వేయడం ఇష్టం లేక, క్యూలైన్‌లలో నిలబడటం నామోషీగా భావించడం వల్ల ఓటింగ్ శాతం 15% వచ్చిన వారు కూడా గెలుస్తూ 85% ఓటు వేయని వారిపై పెత్తనం చేస్తూ ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారని అన్నారు. అవినీతిపరులు గెలిచి ప్రజల సొమ్మును దుర్వినియోగం చేయడం వల్ల దేశాభివద్ధి కుంటుపడుతుందన్నారు.

ఓటర్లలో చైతన్యం తెచ్చేందుకు ఏనుమాములు వ్యవసాయ మార్కెట్, వరంగల్ బస్టాండ్, పండ్ల, కూరగాయల మార్కెట్లలో ప్రచారం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బీసీఐసీ అధ్యక్షుడు వీరగాని సుదర్శన్ గౌడ్, వినియోగదారుల వరంగల్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్, సిటీ ఇన్చార్జ్ సిలువేరు శ్రీనివాస్, మార్కెట్ గ్రేడ్ 2 సెక్రెటరీ రాము, సభ్యులు అనిల్, రాజు పాల్గొన్నారు.





ప్రాంతీయ ఆసుపత్రి అభివృద్ధికి ఎస్‌బీఐ చేయూత

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని రాయపర్తి ప్రాంతీయ ఆసుపత్రి అభివృద్ధికి పరకాల ఎస్బిఐ ఎడిబి శాఖ నుండి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ ఆర్థిక సహాయంతో ఆసుపత్రిలోని ఫర్నిచర్, మెడికల్ పరికరాలు, ఆస్పత్రి పరిసరాల పరిశుభ్రత మొదలగువాటికి వినియోగించనున్నారు. ప్రతి సంవత్సరం ఒక శాఖను ఎంచుకొని దానిని అభివద్ధి చేసేందుకు నిధులు విడుదల చేయడం జరుగుతుందని ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ సతీష్ తెలిపారు. ఈ సంవత్సరం ఆరోగ్య పరిరక్షణలో భాగంగా రాయపర్తి ప్రాంతీయ హాస్పిటల్ కి నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది తమకు నిధులు కేటాయించినందుకు బ్యాంక్ అధికారులను సన్మానించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌వో సాంబశివరావు, సిహెచ్ఓ రమేష్, హాస్పటల్ సూపరిడెంట్ స్వాతి, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ లు ఉపేందర్, నరేష్, ఎస్‌హెచ్ఓ సుజాత, హెచ్ ఈఓ రాజకుమారి, ఎల్ఎల్ జాబ్, ఏఎన్ఎంలు, ఆశాలు, పాల్గొన్నారు.



ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మోడల్ ఈఏపీసీఈటీ నిర్వహణ

- ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఈఏపీసీఈటీకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు హన్మకొండ వ్యాప్తంగా ఉన్నటువంటి జూనియర్ కాలేజీ ఇన్స్టిట్యూట్‌ల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మోడల్ ఈఏపీసీఈటీ టెస్టును నిర్వహించారు. ఈ మోడల్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు టీచర్స్ కాలనీలోని ఎస్సార్ కళాశాలలో అభినందన సభ ఏర్పాటు చేసి వాళ్ళకి బహుమతులు అందజేసినారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్‌లు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ప్రతి సంవత్సరం మోడల్ ఎంసెట్, నీట్, జేఈఈ ఇతర ప్రభుత్వ పోటీ పరీక్షల మోడల్ ఎగ్జామ్‌లను నిర్వహిస్తుందని ఈ సంవత్సరం కూడా హన్మకొండలో మోడల్ ఈఏపీసీఈటీ ఎగ్జామ్‌ను నిర్వహించడం జరిగిందని ఈ మోడల్ ఎగ్జామ్స్ అన్ని కూడా విద్యార్థుల్లో ఉన్నటువంటి సజనాత్మకతను గుర్తించడానికి వాళ్లలో పరీక్షల పట్ల భయాన్ని పోగొట్టడానికి విద్యార్థులకు కొక మొదటి మెట్టుగా ఉపయోగపడుతుందని అన్నారు. ఎంతో మంది విద్యార్థులు ఈ మోడల్ ఎగ్జామ్‌ను సద్వినియోగం చేసుకున్నారని ఈ మోడల్ ఈఏపీసీఈటీ ఎగ్జామ్ నిర్వహించడానికి సహకరించిన కాలేజ్ యాజమాన్యాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మొదటి ర్యాంకు సాధించిన బుడిగపాక కీర్తి, రెండవ ర్యాంకు సాధించిన యువరాజులను సన్మానించి వారికి మహనీయుల పుస్తకాలను అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ కళాశాల ప్రిన్సిపాల్ రాజీరెడ్డి, యూనివర్సిటీ అధ్యక్షులు సాయికిరణ్, ఉపాధ్యక్షులు జస్వంత్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



షార్ట్ సర్క్యూట్‌తో పొలం దగ్ధం

నవతెలంగాణ-నడికూడ

చేతి కందిన పంట ఒక్కసారే విద్యుత్ ఘాతానికి గురై మంటల్లో ఖాళీ బూడిద అయింది. స్థానికుల సమాచారం ప్రకారం నడికూడ మండలం వరికోల్ గ్రామానికి చెందిన ఆరెపల్లి రాములు, ఈర్ల కొమురయ్య, శనిగరం సారయ్య లకు చెందిన 3 ఎకరాల వరి పంట మంగళవారం సాయంత్రం పొలంలో ఉన్న కరెంటు ఫోల్‌పై జంపర్ వైర్లు ఒకదానితో ఒకటి రాపిడై తెగిపోవడంతో ఆ మిరుగులు కింద ఉన్న వరిపంట పై పడడంతో ఒక్కసారే మంటలు అంటుకొని అప్పటికే వీస్తున్న విపరీతమైన గాలికి చూస్తుండగానే రైతులకు సంబంధించిన మూడు ఎకరాల పొలం ఖాళీ బూడిదైంది. దీంతో రైతులు మంటలు ఆర్పడానికి ప్రయత్నించిన చివరికి పంట మొత్తం అగ్నికి ఆహుతి అయింది. దీనితో చేతికొచ్చిన పంట కండ్ల ముందే కాలడంతో రైతులు బోరున విలపించారు. దాదాపు 2 లక్షల వరి ధాన్యం నష్టం కలిగిందని రైతులు ఆవేదన చెందారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

ఎక్సైజ్ పోలీసుల దాడులు

నవతెలంగాణ-నెక్కొండ

ఎక్సైజ్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు ఆధ్వర్యంలో నెక్కొండ మండలంలోని చెరువు ముందు తండా, కున్సోతు తండా, చిన్న కార్పోలు గ్రామాల్లో ఎన్ఫోర్స్మెంట్ వరంగల్, టాస్క్ ఫోర్స్ వరంగల్, నర్సంపేట ఎక్సైజ్‌స్టేషన్ అధికారులు, సిబ్బంది కలసి సామూహికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 45 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని, 2300 లీటర్ల చెక్కెర పానకాన్ని ధ్వంసం చేయడం తోపాటు నలుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి చెప్పారు. ఈ దాడులలో అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు, ఏఈఎస్ మురళీధర్, శ్రీనివాస్ రెడ్డి, సీఐలు నరేష్ రెడ్డి, రమేష్ చందర్, నాగేశ్వర్ రావు, ఎస్సై లు రాజన్న, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



ఎన్నికల ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలి

- ఎన్నికల జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్ చంద్

నవతెలంగాణ-సుబేదారి



ఎన్నికలకు సంబంధించి ప్రజల నుండి ఏవైనా ఫిర్యాదులు అందినట్లయితే వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్‌చంద్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో మీడియా సెంటర్ తో పాటు ఫిర్యాదుల స్వీకరణకు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్, 1950, సోషల్ మీడియా మానిటరింగ్ సెల్, సివిజిల్, ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి, వీడియో సర్వేలెన్స్ టీం మానిటరింగ్ సెల్‌లను వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ మంగళవారం పరిశీలించారు. ఎన్నికలకు సంబంధించి ఇప్పటివరకు ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి, వాటికి తీసుకున్న చర్యలు, సోషల్ మీడియా మానిటరింగ్ సెల్, సివిజిల్‌కు ఎలాంటి ఫిర్యాదులు అందాయి, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, వీఎస్టీ మానిటరింగ్ ఎలా జరుగుతుందనే వివరాలను సంబంధిత అధికారులు ఎన్నికల జనరల్ అబ్జర్వర్‌కు వివరించారు. ఆయా విభాగాలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. అదేవిధంగా మీడియా సెంటర్లో చేసిన ఏర్పాట్లను ఎన్నికల సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. ఎంసీఎంసీకి సంబంధించిన రికార్డులను వారు పరిశీలించారు. మీడియా సెంటర్, కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటుచేసిన వివిధ విభాగాల పనితీరు బాగుండడంతో సంతప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిఆర్ఓ వై.వి. గణేష్, సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ జి.వి. భానుప్రసాద్, అధికారులు మధురిమ, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేయాలి

- జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయాల్

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ మండలంలోని వెంకటాపూర్, అప్పల్‌రావుపేట, నెక్కొండ గ్రామాలలో జిల్లా వ్యవసాయ అధికారి సందర్శించి రైతులకు, డీలర్లకు, వ్యవసాయ విస్తరణ అధికారులకు వాతావరణ ఆధారిత వ్యవసాయ, ఆరోగ్య సంబంధిత సలహాలు అందించి, ఎరువులు, పురుగు మందుల దుకాణాలను తనిఖి చేసి రైతులకు మన ప్రాంతానికి అనువైన నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలనీ ఆదేశించారు. ఈ రోజు క్షేత్ర సందర్శనలో భాగంగా నెక్కొండ మండలంలోని వెంకటాపూర్, అప్పల్‌రావుపేట, నెక్కొండ గ్రామాలలో సందర్శించారు. ఈ సందర్శనకు డి.ఉష, జిల్లా వ్యవసాయ అధికారి, వరంగల్, సారంగం, కన్సల్ టెంట్ జాతీయ ఆహార భద్రత మిషన్, ఉమ్మడి వరంగల్ జిల్లా,వ్యవసాయ అధికారి టెక్నికల్ సిహెచ్ కష్ణా రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి వసంత, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు, డీలర్లకు, వ్యవసాయ విస్తరణ అధికారులకు వాతావరణ ఆధారిత వ్యవసాయ, ఆరోగ్య సంబంధిత సలహాలు అందించారు. వేసవిలో పంటల అవశేషాలను (ప్రత్తి, మొక్కజొన్న, వరి) తగల బెట్టకుండా నేలలో కలిసేవిధంగా దున్నితే నేలలో సేంద్రియ కర్బన శాతం పెరుగుతుందని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్ష సూచనలు ఉన్నందున రైతులు విద్యుత్ స్తంభాలు, చెరువులు,నీటికుంటలకు దూరంగా ఉండాలన్నారు.కోసిన పంటలను ముందు జాగ్రత్తగా సురక్షిత ప్రాంతానికి తరలించుకోవాలని, మార్కెట్‌కు తరలించిన దాన్యం తడవకుండా టార్పాలిన్‌తో కప్పి, వేసవి దుక్కుల వలన భూమిలో నిద్రావస్థలో ఉన్న పంటలపై చీడపీడలు కలిగించే పురుగుల, తెగుళ్ళకు చెందిన వివిధ దశలు భూమిలోనుండి అవి బయటపడి అధిక ఉష్ణోగ్రతలకు చనిపోతాయి. బయటపడిన ప్యూపాలను, గుడ్లను, పక్షులు తిని నాశనం చేస్తాయన్నారు. వేసవి జల్లులను ఆసరా చేసుకుని వేసవి దుక్కులను చేసుకోవాలని జుమట్టి నమూనాలను సేకరించి నేలలోని పోషక విలువల సమాచారం కొరకు మట్టి నమూనాలను పరీక్ష చేయించుకోవలన్నారు.ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆమె సూచించారు. రైతులు పంట పొలంలో వ్యవసాయ పనులు ఉంటే ప్రొద్దున, సాయంత్రం చేసుకోవడం మంచిదని, ఏదైనా అత్యవసర పరిస్థితి ఉంటే తప్ప బయటకి రాకూడదన్నారు. బయటికి వెళ్లినప్పుడు తెలుపు రంగు, వర్ణము కలిగిన పలుచని కాటన్ వస్త్రములను ధరించాలన్నారు. వడదెబ్బ తగిలిన వారిని నీడలో, చల్లని ప్రదేశాలలో ఉంచాలన్నారు.

సుధీర్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లెతాకుల సంజీవరెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూరు



వరంగల్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆత్మకూరు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంజీవరెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం మండలంలోని పెద్దాపూర్, కామారం, పెంచికలపెట గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చెస్తున్న వారి వద్దకు వెళ్లి పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ బిఆర్ఎస్ అభ్యర్థి సుదీర్‌కుమార్ కారు గుర్తుకు ఓటు వేయాలంటూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి పార్టీలను ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ బీజేపీ పార్టీలు రెండు ఒకటేనని ఆ పార్టీ నేతల మాయమాటలు నమ్మొద్దు అన్నారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సుదీర్‌ను గెలిపిస్తే వరంగల్ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమార్ స్వామి, కోఆప్షన్ నెంబర్ ఎండి అంకుష్, టౌన్ పార్టీ అధ్యక్షులు పాపాని రవీందర్, మండల నాయకులు రాజేశ్వరరావు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- ఎన్పీడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్, చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్‌రెడ్డి ఎన్పీడీసీఎల్ పరిధిలోని 16 సర్కిళ్ళ సూపరింటెండింగ్ ఇంజనీర్లకు రాష్ట్రంలో ఈదురు గాలులతో కురుస్తున్న వర్షాలపై పలు సూచనలు చేసారు.ప్రతి ఒక్క సర్కిల్ పరిధిలో 24గంటలు పని చేసేలా కంట్రోల్ రూం ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. అలాగే ప్రతిఒక్క స్టాఫ్ విధిగా హెడ్ క్వార్టర్స్‌లో ఉంటూ సేవలందించాలన్నారు. మెన్ అండ్ మెటిరియలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎక్కడైతే అత్యవసరం ఉన్న యెడల వెంటనే స్పందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. గోదావరి తీర ప్రాంతాలైన ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్ పరిసర ప్రాంతల్లో జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఎక్కడ విద్యుత్ అంతరాయాలు లేకుండా సరఫరా అందించాలని తెలిపారు. ఒక వేళ అంతరాయాలు ఉన్న యెడల ప్రత్యామ్నాయ సరఫరా అందించేటట్లు ఉండాలని చెప్పారు.వినియోగదారులకు అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా అందించేటట్లు ప్రతి ఒక్కరు నిబద్ధతతో యుద్ధప్రాతిపదికన పని చేయాలని తెలిపారు. ట్రాన్స్ ఫార్మర్లకు సంబందించి వెహికిల్లను సిద్ధంగా పెట్టుకోవాలని తెలిపారు. ఎస్పీయం షెడ్లలో ట్రాన్స్ ఫార్మర్ల రిపేర్లు పెంచుకోవాలని, రోలింగ్ స్టాక్ కూడా సన్నద్ధంగా ఉంచుకోవాలని కోరారు. కార్పోరేట్ ఆఫీసులోని కంట్రోల్ రూంకు సంబంధిత సమాచారాన్ని చేరవేయ్యాలని తెలిపారు. జిల్లా సంబంధిత అధికారులతో,శాఖలతోసమన్వయపరుచుకోవాలన్నారు.విద్యుత్ సంబంధిత సమస్యలకు ఫిర్యాదులు తెలియజేయడానికి టోల్ ఫ్రీ నెంబరు.1800 425 0028కు లేదా 1912కు ఫోన్ చేయగలరని కోరారు.



ఉపాధి హామీ పనులు పరిశీలన

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం జోరుగా సాగుతుంది. మంగళవారం ఏపీఓ రాజిరెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధి హామీ పనులను సందర్శించి పరిశీలించారు. అందులో భాగంగా మండలంలోని హౌజుబుజుర్గు గ్రామం కటాక్షాపూర్ చెరువులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన సందర్శించి మాస్టర్ రోల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపిఓ మాట్లాడుతూ మండలంలోనే అత్యధికంగా హౌజుబుజుర్గు గ్రామంలో 390 మంది ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారంగా పనిచేసి రు.300 పొందాలని కూలిలకు సూచించారు. ఆయన వెంట ఫీల్డ్ అసిస్టెంట్ ఒన్నాల చిన్ని, ఉపాధి కూలీలు ఉన్నారు.

దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు

- అదనపు కలెక్టర్ రాధిక గుప్తా

నవతెలంగాణ-సుబేదారి

లోక్‌సభ ఎన్నికల పోలింగ్ రోజున దివ్యాంగులకు ప్రత్యేక క్యూలైన్లను పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసినట్లు హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో స్వీప్ ఆధ్వర్యంలో ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగం పై దివ్యాంగుల (అంధులు, బధిరులు)కు అవగాహన కార్యక్రమం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద దివ్యాంగులు ఓటు వేయడం కోసం వాలంటీర్‌తో పాటు బూత్ అసిస్టెంట్ అందుబాటులో ఉంటారన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో మోడల్ ఈవీఎంల ద్వారా ఓటువేసే విధానం గురించి దివ్యాంగులకు సంజ్ఞల (సైన్‌లాంగ్వేజ్)ద్వారా సంజ్ఞ అనువాదకర్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మధురిమ, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఎం.హరి ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నేలరాలిన మామిడికాయలు తడిసిన ధాన్యం

నవతెలంగాణ-భీమదేవరపల్లి

మండలంలోని మాణిక్యపూర్, వంగర, రంగయ్యపల్లి, గట్ల నర్సింగాపూర్ ముల్కనూర్ గ్రామాల్లో మంగళవారం సాయంత్రం ఈదురు గాలులతో వర్షం పడింది మామిడికాయలు నేలరాలాయి రైతులు ఆరబోసిన వరి ధాన్యం తడిసి ముద్దయింది. పొలాల్లో ఉన్న పశుగ్రాసం వర్షంతో కూడిన ఈదురు గాలులకు కొట్టుకుపోయింది. ధాన్యం తడవడం పశుగ్రాసం వరిగడ్డి కొట్టుకపోవడం కొందరు రైతులకు చెందిన మామిడి తోటల్లో మామిడికాయలు నేల రాలడంతో రైతులు మనోవేదనకు గురయ్యారు.పూర్తిగాఎండగా ఉంటూ అనుకోకుండా ఈదురు గాలుల వర్షం పడటంతో ధాన్యాన్ని కొద్ది సమయంలో కాపాడుకోలేక పోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నేను పక్కా లోకల్ ఆశీర్వదించి గెలిపించండి

- మీట్ ది ప్రెస్‌లో బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్

నవతెలంగాణ-హనుమకొండ

నేను పక్కా లోకల్ అభ్యర్థినని ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే ఎన్నో ఏళ్ల వరంగల్ వాసుల కల మామునూరు విమానాశ్రయాన్ని తీసుకువస్తానని వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు.పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం మీట్ ది ప్రెస్ కార్యక్రమానికి అరూరి రమేష్ హాజరై మాట్లాడారు. నేను గెలుస్తున్నానని గ్రహించి నాపై కడియం వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నాడని, కడియం శ్రీహరి మేక వన్నె పులిలాగా మాట్లాడుతాడని ఆయన రాజకీయాలు గమనిస్తే ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందని అన్నారు. వరంగల్ ప్రజల ఆశీర్వాదంతో ఎంపీగా గెలిచి వరంగల్ ను అన్ని రంగాల్లో అభివద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, సదయ్య జర్నలిస్ట్ యూనియన్ నాయకులు బిఆర్ లెనిన్, బొక్క దయాసాగర్, గాడి పల్లి మధు, గడ్డం రాజి రెడ్డి, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని సూరారం గ్రామంలో కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ గెలుపు కోసం మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్టల మహేందర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం ఉద్దెర హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అన్నారు. కళ్యాణలక్ష్మి పదకం ద్వారా లక్ష రూపాయలతో, పాటు తులం బంగారం ఇస్తామని నమ్మబలికి, అలాగే కరెంటులో కోతలు, 200లోపు యూనిట్లు ఫ్రీగా గృహాలకు ఇస్తామని హామీ ఇచ్చి కొంత మేర అమలు చేసి, పూర్తిగా గహాలకు అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం అమలుచేసి బస్సులు సరిపోకపోవడంతో, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గ్యాస్ బండకు మీరు ఇచ్చిన హామీ ప్రకారం 500 సబ్సిడీ మినహాయించి డబ్బులు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత పనితీరును ప్రజలకు వివరిస్తూ, బీఆర్ఎస్‌తోనే తెలంగాణ ప్రజలకు న్యాయం జరుగుతుందని కారు గుర్తుకు ఓటేసి వినోదన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తంగేడ నగేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగేడ మహేందర్, సోషల్ మీడియా అధ్యక్షులు గుండేటి సతీష్,గ్రామ శాఖ అధ్యక్షులు మేకల బాబు, మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి సంపత్ రావు, కొమురయ్య,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు భాష బోయిన కొమురయ్య, వేముల సమ్మయ్య, సీనియర్ నాయకులు తక్కలపెల్లి పుల్లారావు, తక్కలపల్లి బాపురావు, సాతూరి ప్రహల్లాదరావు, హింగే భాస్కర్, మేకల చేరాలు, ఏంజాల కృష్ణ సాయి, రవీందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజలకు న్యాయం

- అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్

నవతెలంగాణ-ఎల్కతుర్తి

దళిత బహుజనులు 70 శాతం కాంగ్రెస్ వైపే అని అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి చెప్యాలా ప్రకాష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు గడిచిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పరిపాలనను తెలంగాణ రాష్ట్రంలో కోరుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. కాంగ్రెస్ ఇప్పుడు కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని సబ్బండ వర్గాల ప్రజలు, భారతదేశంలోని వివిధ పార్టీలు ప్రజలు, సంఘాల నాయకులు కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొని వచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే తప్ప, మనకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు మనుగడ ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. 10 సంవత్సరాలు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్నది, అప్పుడు భారత రాజ్యాంగం ఎక్కడ అడ్డు వచ్చిందని, మేము సూటిగా అడుగుతున్నాము బిజెపి ప్రభుత్వం గతంలో ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, రైల్వే ప్రైవేటీకరణ చేయడం, భారతదేశంలో ప్రైవేటు వ్యక్తులకు పారిశ్రామికవేత్తలకు కొమ్ము కాస్తున్నది. సామాన్య ప్రజలకు ఏమి చేయలేదు, నిత్యవసర సరుకుల ధరలు పెరగడం, డీజిల్ పెట్రోల్ ధరలు పెంచడం తప్ప ఏమిచేయలేదనీ పేర్కొన్నారు. రైతు చట్టాలకు వెనక్కి తీసుకుంటామని చెప్పి ఈరోజు వరకు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని కోఅరు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు, మారుపాక రవీందర్,మేకల రవీందర్,ఎర్ర ప్రకాష్, పొన్నాల వినోద్, గంగారపు రవి, గిరిమళ్ళ సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



కావ్య గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఐనవోలు

పున్నేలు గ్రామంలో కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థిని కడియం కావ్య గెలుపు కొరకు మంగళవారం ప్రత్యేకంగా తలపెట్టిన ఇంటింటికీ బొట్టు కార్యక్రమంలో పాల్గొన్న ఐనవోలు మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కూసచిరంజీవిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు ఇల్లందుల ఎలిషా, గ్రామ పార్టీ అధ్యక్షులు ఇల్లందుల సారయ్య, కత్తి పర్శరాములు, మందపురి శ్రీనివాస్, గ్రామ మహిళా అధ్యక్షురాలు యాకాంత,పున్నేలు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మామూనూరి బాబు, మామూనూరి నర్సయ్య మేరుగు రాజు, సుదనబోయిన రాజు, కార్యకర్తలు, మహిళా మణులు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు

నవతెలంగాణ పర్వతగిరి

మండలలోని దౌలత్‌నగర్ చెరువు నుండి సోమవారం అర్ధరాత్రి ఎలాంటి ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకుండా మట్టి తరలిస్తున్న వ్యక్తులపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి.వెంకన్న నాయక్ తెలిపారు. హిటాచితో దొంగతనంగా మట్టిని తరలిస్తున్నారనే సమాచారంతో తన సిబ్బందితో వెళ్లి ఒక హిటాచి, ఒక టిప్పర్,3 ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కి తరలించి మట్టిని తరలిస్తున్న గడుదాసు చంద్ర శేఖర్‌తో పాటు 7 గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. అక్రమంగా మట్టిని తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అయన హెచ్చరించారు.

16వ వార్డులో కాంగ్రెస్ ముమ్మర ప్రచారం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు స్థానిక 16వ వార్డులో భువనగిరి లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్ కుమార్‌రెడ్డి గెలుపుకోసం మంగళవారం ముమ్మర ప్రచారం చేశారు. వార్డులో గడపగడపకు ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి మేడే శ్రీనివాస్, 16వ వార్డ్ కౌన్సిలర్ రాదెపాక రామచందర్, వార్డు అధ్యక్షులు గాదపాక ప్రసాద్, గాధపాక బిక్షపతి, కళ్లెపు ఐలయ్య, ముత్యాలు, వార్డు మాజీ అధ్యక్షులు ఇస్మాయిల్, నిర్మాల యాదగిరి, నిర్మాల శంకర్, కడకంచి రమేష్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటే కీలకం : నోడల్ అధికారి వినోద్ కుమార్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ప్రజాస్వామ్యంలో ప్రతీ ఓటు ముఖ్యమేనని జిల్లా స్వీప్ నోడల్ అధికారి వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య సాధనలో భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన ఓటు హక్కు ఎంతో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ ఓటును వేయాలని కోరారు. పోలింగ్ శాతంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. అనంతరం ఓటు ప్రాముఖ్యత, వినియోగంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం నోడల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



బీజేపీని ఓడిద్దాం... ప్రజలను గెలిపిద్దాం...

- సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనక రెడ్డి
- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్

నవతెలంగాణ-జనగామ

ఓటుతో బీజేపీని ఓడించి ప్రజలను గెలిపిద్దామని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనక రెడ్డి అన్నారు. మంగళవారం జనగామ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో హమాలి, దడ్వాయి కార్మికులు, వ్యాపారవర్గాలలో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సీపీఎం అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మోకు కనకారెడ్డి, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్‌లు మాట్లాడుతూ గత 10ఏళ్ల నుండి బిజెపి పాలనలో పేదలకు మాటలు... పెద్దలకు వరాలు ఇస్తూ మోసం చేశారని విమర్శించారు. కార్మికులకు వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చారని పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేశారని విమర్శించారు. రైతులకు వ్యతిరేకంగా మూడు వ్యవసాయ చట్టాలు తెస్తే 13 నెలలు రైతులు పెద్ద ఎత్తున తిరుగుబాటు చేసి 750 మంది ప్రాణాలు కోల్పోయి చట్టాలను వెనక్కి కొట్టారని అన్నారు. ప్రతి ఏటా ఇస్తామన్న రెండు కోట్ల కొలువులు ఇవ్వలేదని, ఇంటింటికి అయోధ్య అక్షింతలు మాత్రం ఇచ్చి పంపిండని అభివృద్ధిలో ఇతర దేశాలు పోటీ పడుతుంటే ధరల పెరుగుదలతో పోటీపడే స్థితికి మన దేశాన్ని దిగజారని విమర్శించారు. హమాలి కార్మికులకు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చేయడం కోసం కనిసం వెల్ఫర్ బోర్డు ఏర్పాటు చెయ్యలేదని అన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ఓటుతో ఓడిద్దాం, ప్రజల కోసం పని చేసే సీపీఎం అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించి, పార్లమెంటుకు పంపించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్, నాయకులు గుండెల్లి రాజు, మహేష్, విప్లవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో లక్ష్యాలను సాధించాలి

- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



విద్యార్థినీ, విద్యార్థులు పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఎస్‌ఎస్‌సీ-2024లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎస్‌సీ-2024 పది ఫలితాల్లో రాష్ట్రంలోనే జనగామ జిల్లా నాలుగవ స్థానంలో నిలవటం ఎంతో గర్వకారణమన్నారు. జిల్లాలోని 32 ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థినీ, విద్యార్థులు 10/10 జీపీఏ సాధించారని, 78 పాఠశాలల్లో వంద శాతం ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాను అగ్రభాగాన నిలబెట్టారని వివరించారు. జిల్లాలోని తరిగొప్పుల మండలం పదిలో వంద శాతం ఫలితాలతో ప్రథమ స్థానంలో నిలవటం చాలా సంతోషకరమన్నారు. అనంతరం పది ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులను మోమెంటోలతో సత్కరించి, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో డీఈఓ రాము, జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, డీఆర్డీఓ మొగులప్ప, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి దయానంద రాణి, డీపీఓ వినోద్ కుమార్, డీటీడీఓ ప్రేమకళ, అన్ని మండలాల ఎంఎస్ఓలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం పర్యవేక్షించిన అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్

నవతెలంగాణ-జనగామ



జిల్లాలోని ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ సందర్శించి, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల8 (రేపటి) వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగానికి అవకాశం ఉందని, పోస్టల్‌బ్యాలెట్ పొందిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రతిరోజూ జరిగిన పోలింగ్ ప్రక్రియను ఎన్నికల పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సిబ్బందికి సూచించారు. కేంద్రంలో తాగునీరు, విద్యుత్, తదితర మౌలిక సదుపాయాల గురించి ఆరాతీశారు. అదే విధంగా హెల్ప్ డెస్క్ పనితీరును పర్యవేక్షించి, రిజిస్టర్‌లను తనిఖీ చేసి, సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగించుకోవాలనే ఉద్దేశంతో భారత ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. ఈ పరిశీలనలో ఆయన వెంట ఏఆర్వో,ఆర్డీఓ డి.కొమరయ్య, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

అకాల వర్షం... అన్నదాత కుదేలు...

నవతెలంగాణ-తరిగొప్పుల

మంగళవారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం రైతులకు అనుకోని నష్టాన్ని మిగిల్చింది. మరికొద్ది రోజుల్లో పంట చేతికొస్తుందనుకున్న క్రమంలో మామిడి తోటలో కాయలు రాలిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. మండలాల్లోని పలు గ్రామాలలో వరి, మొక్కజొన్న పంటలకి తీవ్ర నష్టం వాటిల్లింది. అక్కరాజుపల్లి గ్రామనికి చెందిన తాటి శ్రీనివాస్, జొన్నగొని అంజయ్య, గడ్డి భీమయ్య మామిడి తోటలో కాయలు కింద రాలిపోయాయి. పలు గ్రామాల్లోని తోటల్లో 30 నుంచి 50 శాతం వరకు మామిడి కాయలు నేలరాలాయి. ఇప్పటికే తేనెమంచుతో పూసిన పూతకు వాడిపోయి అంతంత మాత్రంగా కాసిన మామిడి... ఇప్పుడు వర్షంతో కాసిన కాయలు కూడా రాలిపోవడంతో మావి రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే తేనెమంచుతో పూసిన పూతకు వాడిపోయి అంతంత మాత్రంగా కాసిన మామిడి... ఇప్పుడు వర్షంతో కాసిన కాయలు కూడా రాలిపోవడంతో మామిడి రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో 15, 20 రోజుల్లో వరి, మొక్కజొన్న, మామిడి కాయలు కోసి.. మార్కెట్‌కు తరలించే సమయంలో అకాల గాలి దుమారం తమ ఆశలపై నీళ్ల చల్లిందని, తమని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



బీజేపీ, బీఆర్ఎస్‌కు ఓటేస్తే... మురికి కాలువలో వేసినట్లే..!

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

బీజేపీ,బీఆర్ఎస్‌లకు ఓటేస్తే మురికికాలువలో వేసినట్లేనని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం మండలంలోని తాటికొండ గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిరతో కలిసి మాట్లాడారు. గత 15 ఏళ్లుగా స్టేషన్‌ఘనపూర్ ఏ రకమైన అభివృద్ధికి నోచుకోలేదని, కొత్తపల్లి, తాటికొండ గ్రామాల రోడ్డే నిదర్శనం అన్నారు. బీఆర్ఎస్ కల్వకుంట్ల కుటుంబంపై రోజుకో అవినీతి ఆరోపణ, మరోవైపు కాళేశ్వరం లక్ష కోట్ల అవినీతి, మేడిగడ్డ కూలిపోయిందని, కేసీఆర్ బాధ్యత వహించాలని, హైదరాబాద్ చుట్టూతా భూములను కేసీఆర్ కుటుంబం ఆక్రమించుకుందని, అధికారం అడ్డుపెట్టుకొని ఆగం చేశారని, ఫోన్ టాపింగుకు పాల్పడ్డారని, కేసీఆర్ కూతురు కవిత లిక్కర్ కుంభకోణంలో ఇరుక్కుని 100 కోట్ల రూపాయల అవినీతికి పాల్పడి తీహార్ జైల్లో 40 రోజులుగా ఉంటున్న వాస్తవ స్థితిని చూస్తున్నామని అన్నారు. ఇలాంటి సమయంలో ఏ మొహం పెట్టుకొని ప్రజల్లోకి వెళ్లాలనే ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి పిలుపు మేరకు నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీ మారానని అన్నారు. నిన్నటి వరకు ఎమ్మెల్యేగా ఉన్న రాజయ్య వేషాలు, డ్రామాలు, అవినీతి, అక్రమాలు, విలాసాలు, డ్యాన్సులు ప్రజలకు తెలియని ముచ్చట కాదని, బీఆర్ఎస్‌కు రాజయ్యపై ప్రేముంటే, ఎంపీ టిక్కెట్టు ఎందుకు ఇవ్వలేదని, మంచిపేరు లేదనే, పనికిరాని వాడనే ఇవ్వలేదన్నారు. అతని కుటుంబంలో మహిళలు ఉన్నారని, సభ్యత,సంస్కారంలేకుండా నీచంగా మాట్లాడటంపై సిగ్గుగా ఉందన్నారు. నియోజకవర్గ ప్రజలు, అన్ని రాజకీయ పార్టీలు దూరం పెట్టినా రాజయ్యకు సిగ్గురావడం లేదన్నారు. పనులు, పదవులు, దళిత బంధు అమ్ముకున్న దొంగ రాజయ్య వద్దని పనిచేసే కడియం శ్రీహరిని తీసుకుందామని సోదరి ఇందిర చెబితేనే కాంగ్రెస్‌లోకి తీసుకున్నారని అన్నారు. ఇచ్చిన మాట, నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీలోకి వచ్చానని అందరూ మన్నించి స్వాగతం పలకాలని కోరారు. సింగపురం ఇందిరకు మంచి పదవి, నియోజకవర్గ అభివృద్ధికి నిధులు,3వేలకు బదులుగా 7వేల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సీఎం అడిగానని, పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలిపిస్తే మూడు లాభాలు జరుగుతాయని చెప్పుకొచ్చారు. బీజేపికి తెలంగాణ అంటే కోపమని, విభజన చట్టంలో కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, జంక్షన్‌ను డివిజన్ చేయాలని, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, ఒక్క ప్రాజెక్టు, విశ్వవిద్యాలయం, మెడికల్ కాలేజీ, ఐఏఎం వంటి ఏ ఒక్క పరిశ్రమ కూడా తెలంగాణకి ఇవ్వని బిజెపికి ఓటు ఎందుకెయ్యాలో ప్రజలు ప్రశ్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, జిల్లా నాయకులు బెలిదే వెంకన్న, రాపోలు మధుసూదన్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షులు జూలుకుంట్ల శిరీష రెడ్డి, ఎంపీటీసీ బెల్లపు వెంకటస్వామి, భేతి రత్నాకర్ రెడ్డి, సిద్దుల సుదర్శన్, కట్ట వెంకటమల్లు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్, బీజేపీలతో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు : కొమ్మూరి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



బీఆర్ఎస్, బీజేపీలతో రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేదని, అదానీలకు, అంబానీలకు దోచిపెట్టడానికి మోడీ చూస్తుండగా, పదేళ్ల పాలనలో కల్వకుంట్ల కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం స్థానిక డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విభజన చట్టంలోని ఏ ఒక్క హామీ కూడా ఇప్పటి వరకు నెరవేర్చలేదన్నారు. 2014 నుండి కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండగా నిత్యావసర వస్తువుల ధరలు 3 రేట్లు పెరిగాయని, గ్యాస్ ధర రూ.400 నుండి రూ.1200లకు, పెట్రోల్, డిజిల్ ధరలు పెంచారని, ఏడాదికి 2లక్షల ఉద్యోగాలు అన్నారు. కానీ ఇవ్వలేదని విమర్శించారు. బడ్జెట్లో ఉత్తరాది రాష్ట్రాలతో సమాన వాటా ఇవ్వలేదన్నారు. బీఆర్ఎస్ ఈ 10 ఏండ్ల పాలనలో రాష్ట్రాన్ని దోచుకుందని, నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో అధికారంలోకి వచ్చి అన్నింటిలో అవినీతి చేశారని ఆరోపించారు. కేసీఆర్ బిడ్డ కవిత లిక్కర్ స్కామ్ చేసి జైల్లో కూర్చుందని, కేటీఆర్, హరీష్ రావు ఇద్దరు తోడు దొంగలు చేసిన తప్పులు, స్కాంలు చాలవని, ఇంకా అధికారం కోసం బోగస్ ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి జయప్రకాష్, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ దేవయ్య గౌడ్, పీసీసీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు బడికె ఇందిర కృష్ణ స్వామి, ఇతర జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.



అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం : ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-కొడకండ్ల

సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే యశస్విని‌రెడ్డి ఆదేశాల మేరకు పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్తానని పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి ఝాన్సీరెడ్డి అన్నారు. మంగళవారం పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మండలంలోని పాకాల గ్రామంలో ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. పాకాల గ్రామ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానన్నారు. పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ బలపరిచిన కడియం కావ్యకు అత్యధిక ఓట్లు వేసి పాలకుర్తి నియోజకవర్గ చరిత్రను మళ్ళీ తిరగరాయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం కడుగుట తండాలో విస్తృతంగా పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా నెరవేర్చడం జరుగుతుందని ఎన్నికల కోడ్ ఉన్నందున మరికొన్ని సంక్షేమ పథకాలు ఆగిపోయాయని ఎన్నికల కోడ్ అనంతరం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని రేవంత్ రెడ్డి అమలుపరచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు సురేష్ నాయక్, యూత్ అధ్యక్షుడు రాజేష్ నాయక్, గ్రామాధ్యక్షుడు యుగేందర్, కడుగుట్ట గ్రామ పంచాడు మహేష్ నాయక్ పాల్గొన్నారు.

ఐక్యంగా పనిచేద్దాం.. కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దాం...

- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి
- కాంగ్రెస్‌లోకి ఎర్రబెల్లి ముఖ్య అనుచరుడు కిషోర్ రెడ్డి చేరిక

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



ఐక్యంగా పనిచేద్దాం.. కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దాం.... అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మండలం మడిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రధాన అనుచరుడు రామసహాయం కిషోర్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. మండలంలోని వెలికట్ట శివారు శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల సమక్షంలో మడిపల్లి, కంటయపాలెం, మాటేడు, తొర్రూరుకు చెందిన మాజీ సర్పంచ్‌లు గడిల సాయిలు, వేల్పుల అంజలి ఐలయ్య, రావుల అనిల్ రెడ్డి, వెంకటస్వామి, రాగిరాం బ్రహ్మచారి, మడిపల్లి ఉపసర్పంచ్ నలుగురు రామలింగం, బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, పాపిరెడ్డి, నరసింహారెడ్డి,విద్యాసాగర్, వేల్పుల రమేష్, రాములు, హనుమంతు, కృష్ణమూర్తి, నరసింహ నాయక్, బానోత్ సోమేశ్, బానోత్ చందు, కిషోర్, పలువురు వార్డు సభ్యులతో పాటు సుమారు 2000 మంది కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిలు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ ఏ ఎన్నికలు వచ్చినా గెలిచేది నిలిచేది కాంగ్రెస్ పార్టీనేనని, కాంగ్రెస్ పార్టీ గేట్లు తెరవకముందే ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్‌కు క్యూ కడుతున్నారని, గేట్లు తెలిస్తే ఆ పార్టీ నియోజకవర్గంలో ఖాళీకావడం ఖాయమన్నారు. రాబోయే ఎన్నికలలో ఐక్యతతో కలిసి పనిచేసే కాంగ్రెస్‌ని భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు పాత కొత్త లేకుండా కలిసి పార్టీ బలోపేతం కోసం పని చేయాలన్నారు. రాబోయే రోజుల్లో పాలకుర్తిలో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు దక్కకుండా కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యకు నియోజకవర్గం నుండి 50 వేలకు పైగా మెజార్టీ వచ్చే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, మండలాధ్యక్షుడు సుంచు సంతోష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణాధ్యక్షుడు సోమ రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ యాదవ్, నాయకులు నరేందర్‌రెడ్డి, మెరుగు మల్లేశం గౌడ్, అశోక్‌రెడ్డి, యాకూబ్ రెడ్డి, దేవేందర్ రెడ్డి,దొంగరి శంకర్, మడిపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు సోమిరెడ్డి, యూత్ పట్టణాధ్యక్షుడు మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీటీసీ సిద్దులు కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-లింగాలఘనపురం

హన్మకొండ జిల్లాకేంద్రంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇంటి వద్ద మంగళవారం నవాబుపేట గ్రామానికి చెందిన నవబుపేట-పటేల్‌గూడెం ఎంపీటీసీ తీగల సిద్దు గౌడ్ కాంగ్రెస్‌లో చేరారు. వారితో పాటు తీగల శ్రీనివాస్, మాజీ ఆలయ వర్కింగ్ కమిటీ చైర్మన్, తీగల రాజు,(తుఫాన్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు), అల్లాంషెట్టి మల్లేష్ (ఢిల్లీ) మాజీ బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు పయ్యావుల అరుణ్, ఎదునూరి శివ, కత్తుల దినేష్, దండు రాకేష్, పిట్టల సత్య సాయి, తీగల రాజు గౌడ్, ఎస్‌గౌతమ్, పయ్యావుల మహేష్ యాదవ్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, బొల్లంపల్లి నాగేందర్, దుసారి గణపతి, లొక్కుంట్ల ప్రవీణ్, బుషిగంపల ఆంజనేయులు, చింతల రాములు, ముత్తినేని ఉపేందర్, బూడిద ఉప్పలయ్య, గోసుల శ్రీను, గోపాలదాసు ఉపేందర్, బెల్లంకొండ ప్రణయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో...



బచ్చన్నపేట : దళిత సామాజిక వర్గంలో యువతలో మంచి క్యాడర్ కలిగిన వ్యక్తి గిద్దల రమేష్ గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరిన మాజీ సాహస సర్పంచ్ గిద్దెల రమేష్ నేడు సొంత గూటికి చేరుకున్నారు. మండలంలోని పడమటి కేశపురం గ్రామా మాజీ సర్పంచ్ గిద్దేల రమేష్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవడానికి తన వంతు కృషి చేస్తానని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

గీత కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



మాగౌడ్ అన్నసంక్షేమ సంఘం అనే స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మంగళవారం బూరుగు బిక్షపతి గౌడ్ (60) అనే గీత కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. రఘునాథపల్లి మండలం మాదారం గ్రామానికి చెందిన బిక్షపతి గౌడ్ ఇటీవల తాడిచెట్టు ఎక్కుతుండగా కిందపడి మరణించిన విషయం తెలిసిందే. మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోళ్ల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి గర్వాంధుల అశోక్ గౌడ్‌లు జనగామలో జరిగిన ఓ కార్యక్రమంలో వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గట్టు మల్ల గౌడ్, బాల్నే నరేష్ గౌడ్, గర్వందుల అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని గద్దెదింపండి : సీపీఐ, కాంగ్రెస్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

పార్లమెంటు ఎన్నికల్లో దేశంలో మతోన్మాదాన్ని సృష్టించి, ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్ముకున్న, బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించాలని కోరుతూ మండలంలోని అమ్మాపురం గ్రామంలో సీపీఐ, కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా సీపీఐ నాయకులు కోటగిరి కాంతం, గూడేల్లి ఎల్లయ్య, జనగం శీను తదితరులు మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలు లేకుండా అమ్మేసుకొని బడుగు బలహీన పేద వర్గాలకి ఉపాధి అవకాశాలు లేకుండా చేసిన మోడీ ప్రభుత్వాన్ని గద్దదించాలని డిమాండ్ చేశారు. పేద మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలను కోరికలను నెరవేర్చే కాంగ్రెస్‌తో కూడిన ఇండియా కూటమిని అధికారంలోకి తేవాలని కోరారు.





ప్రజా ఆరోగ్యానికి దోహద పడాలి : అంబరీష్

నవతెలంగాణ-గార్ల

ఆశ కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యానికి నిరంతరం దోహద పడాలని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ అంబరీష అన్నారు. మండల పరిధిలోని ముల్కనూరు పిహెచ్‌సిలో మంగళవారం జరిగిన ఆశాడే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.గ్రామాలలో ఏఎన్‌యంలతో కలిసి ఆశాలు ప్రభుత్వం గర్భిణీలు, చిన్నపిల్లలకు, ప్రజలకు అందిస్తున్న వివిధ రకాలైన వ్యాక్సిన్‌లు, అరోగ్య పరమైన మందులను అందించడానికి కృషి చేయాలని అన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణకు నిరంతరం వైద్య అరోగ్య శాఖ ద్వారా అందిస్తున్న వైద్య పరమైన సలహాలు, సూచనలను ప్రజలకు అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని చెప్పారు. అనంతరం హాస్పిటల్ పరిసరాలను పరిశీలించి జాతీయ స్థాయిలో వైద్య ఆరోగ్య శాఖ ఇస్తున్న ప్రతి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని, హాస్పిటల్‌లో సాధారణ కాన్పుల సంఖ్యను పెంచాలని వైద్య అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు పృధ్వి, కృష్ణార్జున, శ్రీనివాస్, సక్కుబాయి, ఏఎన్‌యంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

మద్యం సీసాలు పట్టివేత - కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని రాజు తండ గ్రామంలో పోలీసులు మంగళవారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మద్యం సీసాలు పట్టుకుని నూనావత్ రవీందర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జీనత్ కుమార్ తెలిపారు. రవీందర్ అనే వ్యక్తి బెల్ట్ షాప్‌లో అక్రమంగా నిల్వఉంచిన 10 బీర్ సీసాలు స్వాధీనం చేసుకోగా పట్టుబడిన మద్యం సీసాల విలువ 1625 రూపాయలు విలువ ఉంటుందని ఎస్సై జీనత్ కుమార్ తెలిపారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

నవతెలంగాణ-దంతాలపల్లి



విద్యుత్ షాక్‌తో గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని దాట్ల గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాలు... పి.చనమల్లుకు చెందిన గేదె మేతకు తీసుకెళ్తున్న క్రమంలో ఊరిలోని మార్గమధ్యంలో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ ఎర్త్ వైరుకు తగిలి మృతి చెందింది. అప్పు చేసి రూ.70వేలకు గేదెను కొనుగోలు చేసినట్లు రైతు తెలిపారు. ట్రాన్స్ఫార్మర్లకు ఫెన్సింగ్ లేకపోవడంతోనే ఈ ఘటన జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరారు.

ఉరుములు మెరుపులతో కూడిన వర్షం

నవతెలంగాణ-పెద్దవంగర

ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరవుతున్న మండల వాసులకు కాస్త ఊరట లభించింది. మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. దీంతో మండలంలో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఆకాశం మేఘావృతమై ఉన్నది. గత మూడు రోజుల నుంచి చల్లని గాలులు వీస్తుండటంతో సూర్యుని సెగలతోపాటు వడగాల్పులతో సతమతమవుతున్న మండల ప్రజలు ఊపిరిపీల్చుకుంటున్నారు.



బలరాం నాయక్‌ను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-గార్ల

మానుకోట కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీ లక్ష్మి ఓటర్లను కోరారు. ఈ మేరకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండలంలోని మర్రిగూడెం, పెద్దకిష్టాపురం గ్రామాలలోని ఉపాధి హామీ కూలీల వద్ద మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ ఝాన్సీలక్ష్మీ మాట్లాడుతూ పదేండ్ల బీజేపీ పాలనకు వ్యతిరేకంగా ఓటర్లు అందరూ ఏకమై దేశ ప్రజల సంక్షేమం కోరే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంగావత్ రాంసింగ్, మాజీ ఎంపిపి బానోత్ అర్జున్, అజ్మీర శంకర్, భద్రు, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారామరాజు వర్ధంతి వేడుకలు

గార్ల : అల్లూరి సీతారామరాజు పోరాట తత్వాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరి నాయక్ అన్నారు. అల్లూరి సీతారామరాజు 100వ వర్ధంతిని మండల కేంద్రంలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సీతారామరాజు చిత్ర పటానికి సంఘం నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షులు మాళోత్ శాంతి కుమార్, నాయకులు వీరన్న, రమేష్, కిషన్, సురేష్, సరిత తదితరులు పాల్గొన్నారు.

న్యూ డెమొక్రసీ అధ్వర్యంలో...

అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలను మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో మంగళవారం ఘనంగానిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర రావు, నాగేశ్వరరావు, సుధాకర్, శ్రీను పాల్గొన్నారు.

చిన్ననాటి మిత్రురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో 1990-91 పదవ తరగతి బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు తమ తోటిస్నేహితురాలికి అండగా నిలిచారు. తమ స్నేహితురాలు సింగ్ జ్యోతి భర్త వెంకటేశ్వర్లు ప్రమాదం వల్ల బాధపడుతున్న విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు రూ.50,000 నగదును మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని స్నేహితురాలి ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం అందజేసి పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాటికొండ కిషోర్, నల్ల కిరణ్ కుమార్, సంకపెల్లి శ్రీనివాస్ రెడ్డి, గంట బాలకృష్ణ రెడ్డి, మునికుంట్ల కన్నయ్య, పాసికంటి శ్రీనివాస్, పాల్వాయి శ్రీనివాస్ రెడ్డి, కళావతి, ఉష, తులసి, జి.జ్యోతి, శోభ, ఎస్.జ్యోతి, నిహారిక తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించండి: సీపీఎం



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఎం మండల కార్యదర్శి సాదం రమేష్ అన్నారు. మంగళవారం చిల్పూర్ మండలం క్రిష్ణాజిగూడెం గ్రామంలో సిపిఎం నాయకులు సాదం పరమేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాదం రమేష్ మాట్లాడుతూ బీజేపీ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తున్న ప్రతి పక్షపార్టీలను, ప్రజాసంఘాలను నిర్బంధిస్తున్నదని, ప్రజాస్వామ్య హక్కులను హరిస్తున్నదని దుయ్యబట్టారు. సీబీఐ,ఈడీ, ఇసీ వంటి చట్టబద్ధ సంస్థలను బీజేపీ రాజకీయ ప్రత్యర్థులను దెబ్బతిసేందుకు దుర్వినియోగపరిస్తున్నదన్నారు. కోర్టులు సైతం స్వతంత్రతో వ్యవహరించడాన్ని బీజేపీ సహించలేకున్నదని ఆరోపించారు. బీజేపీ మోసపూరిత వాగ్దానాలు నమ్మవద్దని, మతోన్మాద కార్పొరేట్ బీజేపీ ఓడించి దేశాన్ని కాపాడుకోవాలని, ఇండియా కూటమి అభ్యర్థి కడియం కావ్యని గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గద్ద కుమార్, ఉరడి మల్లయ్య, నారబోయన బిక్షపతి, సాదం ఐలయ్య, సాదం అశోక్, సాదం రామరాజు పాల్గొన్నారు.



ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

- ప్రభుత్వ విప్, డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్

నవతెలంగాణ-మరిపెడ

డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుతూ మాకుల వెంకన్నను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ వేడుకున్నారు. మాకుల వెంకన్న జాతర ముగింపు సందర్భంగా సోమవారం రాత్రి ఆయన ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పూజారులు ఆయన ప్రత్యేకంగా స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామచంద్రనాయక్ మాట్లాడుతూ గిరిజనుల గిరిజనుల ఆరాధ్య దైవం మాకుల వెంకన్న ప్రతి ఏటా గిరిజనులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనకు మొక్కులు సమర్పించుకోవడం చాలా ఆనందకరం అన్నారు. ఈ ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేసుకోవడానికి పూర్తిస్థాయిలో సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, మండలాధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, మాజీ ఎంపీటీసీ, మున్సిపాలిటీ పట్టణ నాయకులు గంధసిరి అంబరీష, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి, మున్సిపాలిటీ పట్టణాధ్యక్షులు తాజుద్దీన్, జిల్లా నాయకులు అప్సర్ పాషా, ఆలయం ఈవో వేణుగోపాల్, నాయకులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే డెలివరీలు జరగాలి

- జిల్లా వైద్యాధికారి కళావతి బాయి

నవతెలంగాణ-గూడూరు

ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీలు జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని జిల్లావైద్యాధికారి కళావతిభాయ్‌అన్నారు. మంగళవారం మండలంలోని అయోధ్యపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పలురికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా గర్భిణీలు తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీలు జరిగేలా చర్యలు తీసుకోనందుకు ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు, ఆశాలు కీలక పాత్ర పోషించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేయకూడదని హెచ్చరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కొనసాగుతున్న జాతీయ కార్యక్రమాలు ఎప్పటికీ అప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున గ్రామాలలో సందర్శించే వైద్య సిబ్బంది ఉదయం 11 గంటల వరకు వెళ్లి సందర్శించాలని సూచించారు. డీఎంహెచ్ఓ బాధ్యతలు చేపట్టిన మొదటిసారి అయోధ్యపురం పీహెచ్సీకి రావడంతో డీఎంహెచ్వోలు వైద్య సిబ్బంది శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి బిందు, డిపిహెచ్ఎన్ మంగమ్మ, అయోధ్యపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి యమున, పిహెచ్ఎన్ కోమల, హెచ్ఇవో లౌక్య నాయక్, సూపర్వైజర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సీరామరాజు వర్ధంతి వేడుకలు



నవతెలంగాణ-ఇనుగుర్తి

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మహంకాళి సలీం, కోశాధికారి గోపందాస్ కృష్ణ, మాజీ సర్పంచ్ దార్లరామ్మూర్తి, ఎంపీటీసీ పింగిలి రజిత శ్రీనివాస్, బేతమల్ల చంద్రయ్య, గండు నాగన్న, బొబ్బిలి మహేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి దేవేందర్, గుజ్జునూరి బాబురావు, చిన్నాలకట్టయ్య, శ్రీనివాస్, ఎస్‌కె ఖాన్, శ్రీనివాస్, నరసయ్య, వెంకన్న, మధు, సుధీర్, మల్లయ్య, వెంకన్న, రజిని, ఇస్తారి, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పోరాడే లౌకికవాదులను గెలిపించండి

- సీపీఐ ఎంఎల్ ఎన్‌డీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గోవర్ధన్

నవతెలంగాణ-నెల్లికుదురు

పోరాడే లౌకిక వాదులను గెలిపించాలని సీపీఐ ఎమ్మెల్యే న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు గోవర్ధన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయన్న అధ్యక్షతన మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మోకాళ్ళ మురళీకృష్ణను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గల అపార సంపదను ప్రకృతి వనరులను దోచుకోవడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత అనేక సంవత్సరాలుగా తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నాయని, బహుళ జాతి కంపెనీలకు కట్టబెట్టే పాలకుల కుట్రలకు వ్యతిరేకంగా పార్టీ అనేక కార్యక్రమాలు కొనసాగించిందని అన్నారు. బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీని వెంటనే స్థాపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు హెచ్.లింగన్న,ఊడుగుల లింగన్న, అఖిలభారత రైతు కూలీ సంఘం తొర్రూర్ డివిజన్ కార్యదర్శి జాటోత్ భిక్షపతి, డివిజన్ నాయకులు తొట్టి హరీష్, నాగన్న, రాము, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థిక సాయం...

నవతెలంగాణ-బచ్చన్నపేట

అకాల వర్షంతో నష్టపోయిన గోపాల్ నగర్ గ్రామానికి చెందిన వలాల శ్రీనివాస్ పిట్టల నరసయ్య కుటుంబాలకు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నగేష్ కమిటీ సభ్యులు తక్షణసాయంగా ఒక్కరికి ఐదువేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గంగారబోయిన మహేందర్, వల్లాల సత్యనారాయణ, బొమ్మ జనార్ధన్, నీల నవీన్, నీల కృష్ణ, చింతల కరుణాకర్, మామిడాల నరసింహులు, సోల బాలరాజు, దుండ కేశవులు,గంగరబోయిన ఐలయ్య,బులగం నాగభూషణం పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- బలరాం నాయక్‌ను గెలిపించండి
- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్











నవతెలంగాణ-నెల్లికుదురు

కాంగ్రెస్‌తోనే ఎంతో అభివృద్ధి సాధ్యమని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని ఆలేరు గ్రామంలోని ఈజీఎస్ ఉపాధి కూలీల వద్దకు వెళ్లి పార్టీ చేస్తున్న కార్యక్రమాలను వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదల యాదవ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ హెచ్.వెంకటేశ్వర్లు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాయని సత్యపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కార్యదర్శి విభూతి బాలాజీ నాయక్ కాసం లక్ష్మారెడ్డిలతో కలిసి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి కూలి కింద వస్తున్న డబ్బులు కొద్దిగానే వస్తున్నాయని, అవి సామాగ్రికి సరిపోవడం లేదని, పెంచాలని ప్రజలు కోరారు. రోజుకు కంటికి ఒక్కొక్కరికి 400 రూపాయలు చొప్పున చెల్లించేదుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఆలేరు, ముప్పారం, నారాయణపురం గ్రామాలకు సంబంధించిన భూములు పట్టాలు కాలేదని వాటిని పేద ప్రజలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు పట్టా హక్కు పత్రాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు.గతపాలకులు ఈప్రాంత ప్రజలను పట్టించుకోలేదని అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది కావున మీ కష్టాలు కడిగినట్లే అని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, ఎంపీటీసీ నజీమ్, గ్రామాఅధ్యక్షుడు కాలేరు మల్లేశం,యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గోగుల అశోక్ యాదవ్, నాయకులు గౌస్, నరేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

చిన్నగూడూరు : మండల కేంద్రంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపుకై ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు,అమలు చేసిన హామీలు వివరిస్తూ కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి నేతలందరూ కలిసికట్టుగా ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు బత్తెం రమేష్ ముదిరాజ్, నాయకులు నగేష్, శ్రీను, జహంగీర్, జీవన్, శ్రీను, ఉపేందర్, వెంకన్న, వీరన్న, బ్రహ్మం, ఎల్లయ్య, రాములు, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ : ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం బలరాం నాయక్‌కు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రధానమంత్రి రాహుల్ గాంధీ కావాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారని, రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు అనేక పథకాలు సంక్షేమం అందుతున్నాయని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీలు ఒకటేనని ఎవరికి ఓటు వేసిన బీజేపీకి వెళుతుందని అలాంటి పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ జాటోత్ సురేష్ నాయక్, కాంగ్రెస్ లీడర్లు నాణ్యనాయక్, యాకయ్య, శాంతయ్య, శీను, సాంబయ్య, ఆనంద్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో పోరిక బలరాం నాయక్ గెలుపు కొరకు మంగళవారం ఇంటింటి ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే తీసుకువచ్చే గ్యారెంటీలను వివరిస్తూ కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండారు దయాకర్, గ్రామాధ్యక్షులు నూకల వెంకన్న, సీనియర్ నాయకులు తండా వెంకటేశ్వర్లు, తండ రామయ్య, కట్ల పాపయ్య, శ్రీనివాస్, భూమయ్య, సారంగం, సంపత్, విక్రం, పప్పీ, రాము ఉప్పలయ్య, సుమన్, ఉప్పలయ్య, అనిల్, అజిత్, అల్లావు, ఘోర మియా, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : మహబూబాబాద్ ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు ఖాయమని గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి అన్నారు. మంగళవారం మచ్చర్ల గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామాధ్యక్షులు కొట్టం వెంకన్న, సదానందం, చారి, శీను,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధా, రాయపురం సాంబయ్య, సొసైటీ వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్ రెడ్డి, మండల సమన్వయ కమిటీ సభ్యుడు కన్నబోయిన వెంకన్న, మండల నాయకులు పెద్దకాసుల కుమారస్వామి, చల్ల వెంకట్‌రెడ్డి, పెసర శివ, కట్ల విష్ణు, హెచ్.శివ, పొంగులకొండ సంపత్, మాజీ ఎంపిటిసి బోడ శంకర్, ఓగ్గుల విజయ్, ధారావత్ రమేష్, యువ నాయకులు మూడు మహేష్, మందుల ప్రవీణ్, దానబోయిన మధు తదితరులు పాల్గొన్నారు.

కవితను గెలిపించి ప్రతిపక్షానికి జీవం పోయాలి

- మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్









నవతెలంగాణ-మరిపెడ

పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాకూతురు మాలోత్ కవితను గెలిపించి ప్రతిపక్షానికి జీవం పోయాలని మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని లక్ష్మతండ, ఎల్లంపేట, సోమ్లతండా, బోట్యాతండా గ్రామపంచాయతీలలో విస్తృతంగా ప్రచార సభలు నిర్వహించారు. ఈ సభకు రెడ్యానాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందుబాటులో ఉన్నాయని, కేసీఆర్ పాలన పోయిన తర్వాత ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారని ఆయన గుర్తు చేశారు. పార్లమెంటు సభ్యురాలుగా అనుభవం కలిగిన ప్రజా ప్రతినిధిగా మాలోత్ కవిత పనిచేశారని ఆయన పేర్కొన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కవితను ఉమ్మడి ఎల్లంపేట నుండి అత్యధిక ఓట్లతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్, ఎంపీపీ గూగులోత్ అరుణ రాంబాబు, జిల్లా నాయకులు రామడుగు అచ్యుత రావు, ఓడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గూగులోత్ వెంకన్న, ఎంపీటీసీ తాళ్లపల్లి రఘు, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సుజాత దేవేందర్, ఎంపీటీసీ అనిత, కామా నాయక్, బదర్ సింగ్, అర్జున్ సింగ్, భుక్య రవి, శ్రీరాములు, ఉప సర్పంచ్ మంజుల, రాజు కుమార్, సుందర్, డిఎస్ రవి, చంద్రానాయక్, ఎల్లయ్య,రాములు,బాబు పాల్గొన్నారు.

బయ్యారం : మోసపూరిత వాగ్దానాలతో గద్దె నెక్కిన కాంగ్రెస్‌ని బొంద పెట్టాలని మహబూబాబాద్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ ఆంగోత్ బిందు నాయక్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోరుతూ మండల ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో నిర్వహించిన ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. మోసపూరిత వాగ్దానలతోగద్దెనెక్కి ఈ రోజు ప్రజలను మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొందపెట్టి మన పార్టీ అభ్యర్థి కవితమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, నాయకులు ఆంగోత్ శ్రీకాంత్ నాయక్, ఏనుగుల ఐలయ్య, బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షులు బానోత్ లక్ష్మణ్ నాయక్, జాల నాగన్న, విజయ్ రెడ్డి, ఉపేందర్ పాల్గొన్నారు.

నెల్లికుదురు : బీఆర్ఎస్ మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి మాలోతు కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని నెల్లికుదురు మండల ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావ్, జెడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి, ఆ పార్టీ జిల్లా నాయకుడు నల్లని నవీన్ రావు, రైతు సమన్వయ సమితి జిల్లా, మండల కోఆర్డినేటర్ బాలాజీ నాయక్, వెంకటేశ్వర రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రధాన కార్యదర్శి రమేష్, శ్రీనివాస్ అన్నారు.ఆపార్టీ మండలాధ్యక్షుడు పరుపాటి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని రామన్న గూడెం, నల్లగుట్ట తండా, రాజుల కొత్తపల్లి, బ్రాహ్మణ కొత్తపల్లి, నెల్లికుదురు గ్రామాలలో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోసం గ్రామ ఉపాధి హామీ కూలీలను కలిసి గత కేసీఆర్ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలు ఇచ్చి మోస చేసిందని, ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకోవడం కోసమే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రజల అభివృద్ధి కోసం గళం విప్పే అభ్యర్థి కవితని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల మండల ఫోరం అధ్యక్షుడు బత్తిని అనిల్ గౌడ్, మాజీ మండలాధ్యక్షులు బిక్కు నాయక్, మండల కోఆర్డినేటర్ వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామాధ్యక్షులు పాశం రమేష్, మాజీ సర్పంచ్ కాశమల్ల పద్మ సాయిలు, బొల్లు మురళి, పిడుగు యాకన్న, తాళ్ల వెంకటరెడ్డి, నోముల వెంకన్న, వార్డ్ మెంబర్స్ మధుసూదనా చారి, బండి శీను, మాజీ ఉపసర్పంచ్ కనుక వీరయ్య కొత్త నరేష్, సురేష్, పడాల మధు పాల్గొన్నారు.

గూడూరు : బీఆర్ఎస్ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మచ్చర్ల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ఈ ప్రచారంలో వైస్ ఎంపీపీ అరే వీరన్న, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు బోడ కిషన్, బీఆర్ఎస్ నాయకులు బాధవత్ సోము, గ్రామాధ్యక్షులు వెంకన్న, ఎంపీటీసీ ఈసం ప్రసన్న రమేష్, వజ్జ సమ్మయ్య, కల్తీ స్వామి, ఈసం మల్లికార్జున్, జలగం సంపత్ రావు పాల్గొన్నారు.





గాలివాన బీభత్సం - దెబ్బతిన్న ఇళ్లు, పంటలు

- నష్టపరిహారం అందించాలి : సీపీఎం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలో కురిసిన వర్షానికి ఈదురు గాలులకు దెబ్బతిన్న పంటలకు, కూలిపోయిన ఇళ్లకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు గొల్లపల్లి బాపురెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఐకెపి కేంద్రాలలో తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని, ఇల్లు కూలిపోయిన వారికి వెంటనే ఇల్లు కట్టించి ఇవ్వాలని, మామిడి తోటలకు ఎకరానికి 50 వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. చిన్నరామంచర్ల మొండికుంటలో అన్నబోయిన యాదగిరి ఇంటి పైకప్పు రేకులు మొత్తం ఎగిరిపోయాయి. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్దయింది. అలాగే చెట్టు కొమ్మలు విరిగి విద్యుత్ లైన్స్ తెగిపోయి మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో అంధకారం నెలకొంది. రోడ్డు మీద ఉన్న చెట్ల కొమ్మలను జేసీబీ సహాయంతో పోలీసు, అధికారులు తీసివేశారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతులు కోరారు.

కాంగ్రెస్‌లో చేరిన కడియం నీ బేరమెంత..?

- ప్రాణం పోయినా లింగంపల్లి ప్రాజెక్టు రానీయను
- మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నైతిక విలువలకు తిలోదకాలిచ్చి, అనైతికంగా అప్రజాస్వామ్యంగా, తిన్నింటి వాసాలు లెక్కపెట్టిన తీరులో, నమ్మిన కేసీఆర్‌ను, బీఆర్ఎస్ పార్టీకి, నియోజక వర్గ ప్రజలను నమ్మకద్రోహం చేసి కాంగ్రెస్‌లో చేరాడని, సిగ్గుశరముంటే తక్షణమే కడియం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని, 42 ఏండ్లుగా కాంగ్రెస్‌ను తిడుతూనే, ఆ పార్టీకి నేటికీ ఓటెయ్యలేదని బహిరంగంగా చెప్పిన కడియం శ్రీహరి, ఆరు నెలలలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని అప్రజాస్వామిక పదజాలం వాడి, కాంగ్రెస్ పార్టీలోకి చేరిన కడియం నీ బేరమెంతో నియోజకవర్గ ప్రజలకు తెలపాలని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ప్రశ్నించారు. మంగళవారం చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి, కొండాపూర్, లింగంపల్లి, మల్కాపూర్, తీగలతండా, రేగడితండా, రాజవరం, చిన్నపెండ్యాల, చిల్పూరు గ్రామాల్లో బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంటు నియోజక వర్గ ఎంపీ అభ్యర్థి సుధీర్ కుమార్ గెలుపు కోసం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం వెంకటేశ్వర పల్లె మాజీ సర్పంచ్ తోకల దివాకర్ రెడ్డి నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ నియోజక వర్గంలో ప్రజానాయకుడుగా తానున్నానని, కడియం మాత్రం రాజకీయ నాయకుడిగా ఎత్తులు, జిత్తులు, జిమ్మిక్కులు చేస్తూ నడచే స్వభావం కలవాడని అన్నారు. రూ. 2865 కోట్ల రూపాయలతో లింగంపల్లి రిజర్వాయర్ టెండర్ కాగా, గుత్తేదారు కడియంకు 6కోట్లు ముట్టజెప్పారని ఆరోపించారు. లింగంపల్లి రిజర్వాయర్ నిర్మాణం లాభం లేదని, ప్రాణం పోయినా లింగంపల్లి రిజర్వాయర్ రానీయనని అన్నారు. రూ.134 కోట్లతో ఎగువ గ్రామాలైన లింగంపల్లి, కొండాపూర్, ఇతర గ్రామాలకు సాగునీరు అందించేందుకు కేసీఆర్ నాయకత్వంలో శ్రీకారం చుట్టామని, ఆ పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ప్రశ్నించే గొంతు కెసిఆర్ కావాలని ఓటేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కడియం కావ్యను ఓడగొట్టేందుకు నియోజకవర్గంలో రంగం సిద్ధమైందని, అభివృద్ధి కోసం, కడియం కాంగ్రెస్‌లోకి పోలేదని, అనేక అభివృద్ధి పనులకు అడ్డుగా నిలిచిన నిరోధని, నియోజకవర్గంలో వంద పడకల ఆసుపత్రి, మున్సిపాలిటీ కాకుండా అడ్డుపడినట్లు ఆరోపించారు. తెలంగాణ యావత్తు కడియం కులం విషయంపై కోడై కూస్తున్నదని, 60 ఏండ్లుగా ఎస్సీ రిజర్వేషన్ అప్పనంగా వాడుకుంటున్నాడని, కాగా కుల విషయంలో వివరించే ప్రయత్నం శ్రీహరి చేయలేదన్నారు. కడియం కావ్య మత విషయంలో నిజం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మెహందీ నజీర్ కడియమని, తన మనవరాలు పేరుతో కొత్త సాంప్రదాయం తెచ్చారన్నారు. రాజకీయంగా ప్రజా జీవితంలోకి వచ్చాక, ప్రజలకు జవాబు దారిగా ఉండాల్సిన బాధ్యత ఉంటుందని, కులం, మతం విషయంలో పారదర్శకంగా ఉండాలని హితవు పలికారు. ఏమొహం పెట్టుకొని తన కూతురికి ఓటు వేయాలని అడుగుతున్న కడియం, కాంగ్రెస్ అభ్యర్థి కావ్య పార్టీకి చేసిన సేవ ఏమిటో తెలపాలన్నారు. తన కూతురు కాకుండా కాంగ్రెస్ పార్టీలో దాదాపు 58 మంది దళిత సీనియర్ నాయకులు ఉన్నారని, కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన వారిని విస్మరించి కావ్యకు ఎంపీ టిక్కెట్టు కాంగ్రెస్ పార్టీ ఇవ్వడంపై ఆంతర్యం ఏమిటన్నారు. మాలలు, బైండ్ల కులస్తులపై తమకు ఎలాంటి కోపం లేదని, సామాజిక న్యాయం అందరికీ వర్తించాలనేది ఉద్దేశమన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదన్నారు. సుధీర్ కుమార్ కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎడవెల్లి క్రిష్ణారెడ్డి, ఆకుల కుమార్, మనోజ్ రెడ్డి, మహేందర్ రెడ్డి, దివాకర్ రెడ్డి, రమేష్ నాయక్, రంగు హరీష్, నీరటి రాజు తదితరులు పాల్గొన్నారు.



నిరుపయోగంగా సోలార్ బోర్..!

- దాహార్తికి అలమటిస్తున్న మూగజీవాలు
- పట్టించుకోని అటవీశాఖ అధికారులు





నవతెలంగాణ-బయ్యారం

అటవీ శాఖ ఆధ్వర్యంలో వేసవిలో మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన సోలార్ బోర్లు అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల నెలల తరబడి నిరుపయోగంగా ఉన్నాయి. అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోలార్ బోర్లుపనిచేయకపోవడంతో మూగజీవాలు దాహార్తికి అరణ్య రోదన, ఆర్తనాదాలతో అలమటిస్తున్నాయి. మూగజీవాల దాహార్తి తీర్చలేని అటవీ శాఖ సోలార్ బోర్ పై **'నవతెలంగాణ'** ప్రత్యేక కథనం. మండల పరిధిలోని మోట్లతిమ్మాపురం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సోలార్ బోరు నెల రోజులకు పైబడి పని చేయకపోవడంతో వన్యప్రాణులు దాహార్తికి అలమటిస్తున్నాయి. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోబడి వన్యప్రాణులకు జలగండం ఏర్పడింది. నెలలు తరబడి బోరు పనిచేయకపోయినా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో వన్యప్రాణుల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం వెచ్చిస్తున్న లక్షల రూపాయలు నిరుపయోగంగా మారాయి. వన్యప్రాణుల దాహార్తిని తీర్చడానికి ఏర్పాటు చేసిన నీటి కుంటలు పూర్తిగా ఎండిపోయి బీటలు బారాయి. జంతువుల ఆకలి తీర్చేందుకు సాగు చేస్తున్న గ్రాస్ పూర్తిగా ఎండిపోయి నిరుపయోగంగా మారింది. మండలంలో ఎండలు మండుతుండడంతో వన్యప్రాణులు దాహార్తికి అలమటిస్తున్నాయి. వీటికి నీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన సోలార్ బోర్, సాసర్ ఫీట్లు నిరుపయోగంగా మారాయి. దీంతో జలం కోసం జంతువులు పొలాలు, గ్రామాల శివారులలోని చెరువుల వద్దకు వస్తున్నాయి. మండలంలోని ఏజెన్సీ ప్రాంతంలోని వన్యప్రాణుల దప్పిక తీర్చేందుకు అటవీశాఖ ఆధ్వర్యంలో సోలార్ బోర్, సాసర్ ఫీట్ల ద్వారా జలాన్ని అందించి జంతువుల దాహార్తిని తీర్చడం లక్ష్యం అయితే ప్రస్తుతం చాలా చోట్ల నీటిని నింపడం ఆలస్యం అవ్వడం, సోలార్ బోర్లు నెలల తరబడి నిరుపయోగంగా ఉండడంతో వన్యప్రాణాలు దాహార్తికి అలమటిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వన్యప్రాణుల దాహార్తిని తీర్చేందుకు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై సంబంధిత బీట్ ఆఫీసర్ భరణి కుమార్‌ను వివరణ కోరగా.. సోలార్ బోర్ పాడైపోవడంతో నెల రోజుల క్రితం ఉన్నత అధికారులను సంప్రదించి రిపేరుకు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

అల్లూరి పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం



నవతెలంగాణ-తొర్రూరు

అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దామని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సంతోష్ అన్నారు. మంగళవారం తొర్రూరులో అల్లూరి 100వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శేఖర్, మధు, మహేష్, బాలు, వెంకటేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఇసుక రీచ్‌ల వద్ద డంపింగ్ పనుల అడ్డగింత



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం లోని మేడిగడ్డ దిగువన కొత్తగా ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌లలో ఇసుక డంపింగ్ పనులను సోమవారం నుండి రెండు రోజులపాటు అంబట్ పల్లి గ్రామస్తులు అడ్డుకున్నారు. మేడిగడ్డ బ్యారేజి దిగువన ఇసుక రీచులను ప్రభుత్వం గుర్తించి సొసైటీలకు అప్పజెప్పింది. ఆయా ఇసుక రిచ్ లల్లో మ్యాన్యువల్ పద్ధతిలో ఇసుక డంపింగ్ నిర్వహించాల్సి ఉండగా 2 3, 4 ఇసుక క్వార్లతో పాటుపెద్దంపేట పంకనఇసుక రీఛాలో యంత్రాలతో డంపింగ్ చేస్తున్నారు. దీంతో అంబట్ పల్లి గ్రామస్తులు ఆయా ఇసుక రీచ్‌ల వద్దకు వెళ్లి డంపింగ్ పనులను అడ్డుకున్నారు. ఇసుక రీచ్ లలో నిబంధనలకు విరుద్ధంగా గుత్తేదారులు భారీ యంత్రాలతో డంపింగ్ చేస్తున్నారు. దానిని నిరసిస్తూ గ్రాస్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ పనులను అడ్డుకొని గుత్తేదారులను నిలదీశారు. తమకు ఉపాధి కల్పించే వరకు ఇసుక డంపింగ్ నిలిపివేయాలని కోరారు. ఈ ఇసుక క్యారీల్లో కూలీలకు ఉపాధి కల్పించకుండా గుత్తెదారులు ఇష్టానుసారంగా వ్యవహరించం పట్ల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ పనుల్లో ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.

ప్రమాదవశాత్తు నిప్పంటుకొని శ్రీగంధం తోట దగ్ధం



నవతెలంగాణ-రేగొండ

ప్రమాదవశాత్తు నిప్పంటుకుని శ్రీగంధం తోట దగ్ధమైన సంఘటన మండ లంలోని మడతపల్లిలో మంగళవారం చోటు చేసుకుంది. బాధిత రైతు, గ్రామస్తుల కథన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామా నికి చెందిన కందకట్ల బిక్షపతి గత రెండు సంవత్సరాల క్రితం తనకున్న ఐదెకరాల వ్యవసాయ భూమిలో శ్రీ గంధం, టేకు, సర్వే మొక్కలను నాటాడు. కాగా పక్క చేను రైతు మిరప కొరకను కాలబెడుతుండగా ప్రమాదవశత్తు మిరుగులు పడి సుమారు నాలుగు ఎకరాలలో శ్రీగంధం, టేకు, సర్వే చెట్లు ధ్వంసమైనట్లు రైతు తెలిపాడు. పరకాల నుండి ఫైర్ ఇంజన్, గ్రామంలో 100 మంది యువకులు వచ్చి మంటలను చల్లార్చారు. తోటలో ప్రత్యేకంగా వేసిన షెడ్డు తో పాటు, డ్రిప్పు పైపులు మొత్తం దగ్ధం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశాడు. రెండు సంవత్సరాల నుండి సుమారుగా 40 లక్షల రూపాయలను ఖర్చు చేసినట్లు రైతు బిక్షపతి తెలిపారు. ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.

కూల్... కూల్ !

- ఉక్కపోత నుంచి ఊరట...
- ఉరుములు మెరుపుల వర్షాలతో చల్లబడ్డ వాతావరణం..
- భూపాలపల్లి జిల్లాలో మోస్తరు జల్లులు
- మరో మూడు రోజులపాటు వానలే
- హెచ్చరించిన వాతావరణశాఖ
- ఆందోళనలో రైతాంగం



నవతెలంగాణ-భూపాలపల్లి

నిప్పుల కొలిమిలా మండుతున్న ఎండలతో అల్లాడు తున్న జనాలకు ఊరట లభించింది. అల్పపీడన ద్రోణి ఆవర్తనం మహారాష్ట్రలో కేంద్రీకతం కావడంతో మంగళ వారం ఉదయం నుండి ఉరుములు మెరుపులతో జిల్లాలో వర్షాలు కురిశాయి. వేసవి తాపానికి ఉక్కిరిబిక్కిరి అవు తున్న జిల్లా ప్రజలు ఊరటచెందారు. జిల్లాలోని 12 మండలాల ఏజెన్సీ ప్రాంతాల తో పాటు, భూపాలపల్లి సింగరేణి కోల్ బెల్ట్, చెల్పూర్ జెన్కో ప్రాంతాల్లో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది.

గత కొన్ని రోజులుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 46.1 డిగ్రీల పగటి ఉష్ణోగ్రతలు నమోదు కాగా, మంగళ వారం కురిసిన వర్షానికి ఒకేసారి ఏడు నుంచి ఎనిమిది డిగ్రీలు తగ్గి వాతావరణం చల్లబడింది. భూపాలపల్లి జిల్లా మహ ముత్తారం, గణపురం మండలాల్లో మోస్తరు వర్షాలు కురిసాయి.

భూపాలపల్లి పట్టణంలో 0.9 సెంటీమీటర్ల వర్షం

భూపాలపల్లి పట్టణంలో వాతావరణం చల్లబడి ఆహ్లాదకరంగా ఉంది. మంగళవారం జిల్లా కేంద్రంలో 0.9 సెంమీ వర్షపాతం, మహాముత్తారం 1.4, గణపురం సాధారణం కంటే 4.2 సెంటీమీటర్ల అత్యధిక వర్షపాతం నమోదైంది. దీంతో పలుచోట్ల ధాన్యం తడిసి ముద్దవగా కొన్నిచోట్ల భారీ వక్షాలు నేలకొరిగాయి. మరో మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని ఉష్ణోగ్రతల్లో మార్పు ఉంటుందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. మొత్తానికి భానుడి భగభగలతో అల్లాడుతున్న జనం చల్లబడ్డ వాతావరణంతో ఊపిరి పీల్చుకుంటున్నారు. కాగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో వర్షం కురుస్తోంది. ఈదురుగాలులతో కూడిన వర్షం పడుతోంది. వర్షం కారణంగా రైతులు ఆందోళనలో ఉన్నారు. తాము పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకకు తరలించారు. ఐకేపీ కేంద్రాల్లో ధన్యాన్ని రాశులుగా పోసి ఉంచారు. చాలా చోట్ల



ఇంకా ధాన్యం కొనుగోళ్లు పూర్తవలేదు. ఇప్పుడు వర్షం పడుతుండటంతో.. చేతికందిన పంట నీళ్ల పాలవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు



సుధీర్ కుమార్‌ను ఆదరించాలి

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-చిట్యాల

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మారెపల్లి సుదీర్‌కుమార్ ాభారీ మెజారిటీతో గెలిపించాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళ వారం మండలంలోని జడలపేట,నైన్పాక,వరికోల్పల్లి,చైన్పాక గ్రామాలల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ముఖ్య కార్యకర్తలతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన మాట్లా డారు. అనంతరం జడలపేట గ్రామంలో జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి ప్రజలను కలసి సుధీర్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



గరీబోడి బలమైన ఆయుధం ఓటు...

మాజీ ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

గరీబోడికి బలమైన ఆయుధం ఓటు అని మంథని మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్టమధూకర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బాగంగా కాటారం మండలంలోని దేవరంపల్లి, దామెరకుంట గ్రామాల్లోని చెరువుల్లో జరుగుతున్న ఉపాధిహామీ పని ప్రదేశాల్లో పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెసోళ్ల మాయ మాటలు నమ్మి నాలుగు నెలలుగా గోసపడుతున్నామని, మళ్లీ నమ్మితే ఐదేండ్లు ఆగమై పోతామన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడు ప్రజలకు ఇబ్బందులు రానియ్యలేదని, ప్రజల అవసరాలను గుర్తించే పథకాలకు రూపకల్పన చేశారన్నారు. తాను ఎమ్మెల్యేగా నాలుగున్నర ఏండ్లు అభివృద్ధి పనులు చేస్తే డబ్బులు సంపాదించుకుంటున్నాడని కాంగ్రెస్ బదనాం చేసిందన్నారు. మళ్లీ పార్లమెంట్ ఎన్నికలు రాగానే ప్రజల్లోకి వచ్చిమాయమాటలు చెప్పున్నారని, అబద్దాలతో అధికారంలోకి రావడం కాంగ్రెస్ నాయకులకు అలవాటేనని అన్నారు. వారిని నమ్మి మళ్లీ మోసపోవద్దని సూచించారు. పెద్దపల్లి ఎంపీగా కొప్పుల ఈశ్వర్‌ను గెలిపిస్తే అండగా ఉంటారని, బారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.



భూ నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలి


ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి రమేష్

నవతెలంగాణ-భూపాలపల్లి

30 ఏండ్ల కిందట సింగరేణిలో భూములు కోల్పోయిన గడ్డిగానిపల్లి, సెగ్గంపల్లి రైతులకు నష్టపరిహారంతో పాటు వారి కుటుంబాలకు ఉద్యోగాలు ఇస్తానని అగ్రిమెంట్ చేసుకున్న సంస్థ ఆ ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్ అన్నారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక ఏఐటీయూసీ కొమురయ్య భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సింగరేణిలో భూములు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వకుండా స్థానికేతరులకు వరంగల్, జనగాం లాంటి ప్రాంతాల వారికి సెక్యూరిటీ గార్డులుగా ఉద్యోగాలు 90 శాతం మందికి ఇచ్చారని అన్నారు. ఈ ఉద్యోగాల పేరుతో లక్షలు వసూలు చేసి స్థానికేతరులకు కాకుండా బయటి వారికి ఉద్యోగాలు ఇచ్చారని అన్నారు. స్థానికులకు 10 శాతం కూడా ఉద్యోగాలు ఇవ్వలేదని, ఈ విషయంపై ఏఐటీయూసీ నాయకత్వం సిఎండి బలరాం నాయక్ ను కలిసి ల్యాండ్ లూసర్స్ కు ఉద్యోగాలు ఇవ్వాలని కోరామన్నారు. స్పందించిన సీఎండీ భూపాలపల్లి జీఎంకు ఆదేశాలు జారీ చేశారన్నారు. సింగరేణిలో ఎంతమంది భూములు కోల్పోని వారు ఉద్యోగాలు చేస్తున్నారో వివరాలు పంపించాలని, భూములు కోల్పోయిన వారికి వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించి వారికి న్యాయం చేయాలని ఆదేశించారన్నారు. ఎవరైనా భూములు కోల్పోయి ఉద్యోగాలు రానివారు స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో సంప్రదించాలని, వారికి న్యాయం జరిగే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి గురిజేపల్లి సుధాకర్ రెడ్డి, సప్ప కష్ణమూర్తి, ఇసుక చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

గాలి వానకు నేలమట్టమైన ఇల్లు

నవతెలంగాణ - తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలం దామెర వాయి గ్రామానికి చెందిన మోరే ప్రశాంత్ అనే రైతు కు చెందిన ఇల్లు పూర్తిగా ధ్వంసం అయింది. వర్షం పడుతున్న సమయంలో వేగవంతమైన గాళ్లు వీయడంతో ఇల్లు ధ్వంసం అయినట్లు బాధితులు తెలిపారు. కూలి నాలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్న ప్రశాంత్ కుటుంబం దిక్కుతోచని పరిస్థితుల్లో ఉంది. కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుకుతున్నారు.

దేశంలో కాంగ్రెస్ రాబోతుంది.. రాహుల్ గాంధీనే ప్రధాని

- మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

దేశంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని దేశ ప్రధాని రాహుల్ గాంధీ కాబోతున్నారని, కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పోరిక బలరాంనాయక్‌ను గెలిపించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ గ్రామీణ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం మంగపేట, ఏటూరునాగారం, తాడ్వాయి కన్నాయిగూడెం మండలాల మహబుబాబాద్ పార్లమెంట్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడారు. దేశంలో ఇందిమ్మ రాజ్యం వస్తే కాంగ్రెస్ పార్టీ కులాలకు అతీతంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అభివృద్ధి చేస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వం జీఎస్టీ తీసుకువచ్చి రూ.54 లక్షల కోట్లను పేదల నుంచి వసూలు చేసిందని తెలిపారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఎన్ని ఇచ్చారో చెప్పాలన్నారు. ప్రధాని మోదీ ఇచ్చిన హామీలు పదేళ్లలో ఒక్కటి కూడానెరవేరలేదన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారంటీలు అమలు చేశామన్నారు. బీఆర్ఎస్ 10 ఏండ్ల పాలనలో రాష్ట్రాన్ని లూటీ చేసిందని విమర్శించారు. మహిళలకు వడ్డీ లేని రుణాలతో పాటు 10 లక్షల జీవిత భీమా ఇస్తామన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, ఇండియా కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



వాజేడు :మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే మీ ప్రాంత సమస్యలను పరిష్కరిస్తానని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గెలుపు ఎలాగో కాంగ్రెస్ పార్టీదే కానీ మెజార్టీ అత్యధికంగా సాధించాలని అన్నారు. పోదెం వీరయ్య తెల్లం వెంకట్రావు ఇద్దరు కూడా సమన్వయంతో పనిచేసి భద్రాచలం డివిజన్ లో అన్ని నియోజకవర్గాల కంటే అత్యధిక మెజార్టీ తీసుకురావాలని కోరారు. భద్రాచలం నియోజకవర్గం సమస్యల పరిష్కారం కోసం తమవంతు కృషి చేస్తామని అన్నారు. రైతుల సమస్యలను గుర్తించి అధికారులతో సమీక్షలు నిర్వహించి రైతులకు ఉపయోగపడే విధంగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. విద్య వైద్య రంగాల సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తామన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ కు ఒక్క పార్లమెంట్ సీటు కూడా రాదని అన్నారు. మోడీకుంట పాలెంవాగు ప్రాజెక్టుల నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. అటవీశాఖ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే పోదాం వీరయ్య, భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర రవిశంకర్, నల్లపు దుర్గాప్రసాద్ వెంకటాపురం జెడ్పీటీసీ పాయం రమణ చర్ల జెడ్పీటీసీ ఇర్పాశాంత, వెంకటాపురం పిఎసిఎస్ అధ్యక్షుడు చిడం మోహన్రావు, పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, వాజేడు సొసైటీ అధ్యక్షులు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ లోకి చేరికలు

వాజేడు మండలంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో మండల బీఆర్ఎస్ అధికార ప్రతినిధి చెన్నం ఎల్లయ్య చేరారు. ఆయనకు మంత్రి తుమ్మల కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాంపురం గ్రామానికి చెందిన 15 మంది బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు.

అర్హులైన రైతులకే రైతుబంధు

మంగపేట : రాష్ట్రంలో అర్హులైన రైతులకు మాత్రమే రైతు బంధు పథకం అమలు చేయనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలానికి వచ్చిన ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. యాసంగి సీజన్‌కు సంబంధించిన నగదును ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఐదెకరాలకు పైగా భూములు ఉన్న రైతులకు ఎకరాకు రూ.5000 చొప్పున ఖాతాల్లో జమ అవనున్నట్లు వెల్లడించారు. త్వరలో రైతుబంధుపై విధివిధానాలు రూపొందించి అర్హులైన రైతులకు మాత్రమే రైతుబందు ఇవ్వాలని తీర్మనించినటు తెలిపాడు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, తదిరతులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ లోకి భారీ చేరికలు

- బలరాం నాయక్‌ని గెలిపించుకోవాలి : మంత్రి సీతక్క

నవతెలంగాణ - ములుగు

ఏటూరునాగారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి సీతక్క సమక్షంలో మంగళవారం కన్నాయిగూడెం మండలలో వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ లో చేరారు. వారికి మంత్రి సీతక్క కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ... దేశం లో దూర్మార్గమైన పరిపాలన చేస్తున్న బీజేపిని అంతమందిచడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని అన్నారు. గవర్నమెంట్ సంస్థలను అంబానీ, ఆదానిలకు కట్టబెట్టిన మోడీ కి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయాలని కోరారు. దేశంలో భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర జరుగుతోందని, రిజర్వేషన్లు తీసేందుకు బీజేపీ యత్నిస్తున్నదని అన్నారు. బీజేపికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముదురుకోళ్ల బిక్షపతి, జనగాం మహేష్, గుర్రవుల మాజీ సర్పంచ్, మండలల అధికార ప్రతినిధి కొంచర్ల ముత్తయ్య, బీఆర్ఎస్ మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు కుందారపు మల్లికార్జున్, వాసంపెల్లి రమేష్, బీజేపీ మండల యూత్ నాయకులతోపాటు బీఆర్ఎస్ నాయకులు బత్తిని ఎల్లాస్వామి, మాజీ బీజేపీ గ్రామ అధ్యక్షులు బీరెల్లి సంతోష్,తదితరులు అధికసంఖ్యలో కాంగ్రెస్‌లో చేరారు. కన్నాయిగూడెం మండల అధ్యక్షులు ఎండీ అఫ్సర్ పాషా, మండల ఇన్‌చార్జి జాడి రాంబాబు, జడ్పీటీసీ నామ కరం చందు గాంధీ, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాటి రాజబాబు కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అబ్బు రమేష్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కటకం మల్లయ్య పాల్గొన్నారు.

అభివద్ధి బాధ్యత నాది గెలిపించే బాధ్యత మీది : సీతక్క

మంగపేట : ములుగు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత నాదని పార్లమెంటు ఎన్నికల్లో బలరామ్ నాయక్‌ను గెలిపించే భాధ్యత మీదని మంత్రి సీతక్క అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని బ్రహ్మనపల్లి చెక్ పోస్ట్ నుండి ఏటురునాగారం వరకు బారి బైక్ ర్యాలీ చేపట్టగా సీతక్క జెండా ఊప ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే పేదలకు ఏడాదికి 100 రోజులు పని కల్పించాలని ఉపాధి హామీ చట్టం తీసుకచ్చిందని అన్నారు. ఇప్పుడున్న బీజేపీ ప్రభుత్వం ఏడాదికి 42 రోజులో పని కల్పిస్తుందని అన్నారు. మళ్ళీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏడాదికి 100 రోజులు పని కల్పించడంతో పాటు గతంలో మాదిరిగానే పని ముట్లు అందిస్తామని, ఉపాధి హామీ కూలీలకు రోజుకు 400 రూపాయలు అందిస్తామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ దొందూ దొందేనని ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. కెసిఆర్ 10 యేండ్ల లో 7 లక్షల కోట్లు అప్పు చేస్తే నరేంద్ర మోడీ లక్షల కోట్లు అప్పు చేశాడని ప్రభుత్వ రంగ సంస్థలు మోడీ మిత్రులకు కట్టబెట్టి పేదల నడ్డి విరిచారని విమర్శించారు. బిజెపి ఎత్తుగడలు తిప్పికొట్టి కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న బలరాం నాయక్ కు ఆదరించాలన్నారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, మండల వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, బీసీ సెల్ అధ్యక్షుడు ముత్తినేని ఆదినారాయణ, మైనారిటీ సెల్ మండల శాక అధ్యక్షుడు హిదాయతుల్లా, బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి : కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, మెటీరియల్ పంపిణీకి ఏలాంటి ఇబ్బందులు రావొద్దని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాటు చేయు స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు నిర్వహణలో భాగంగా ఈ నెల 13 వ తేదీన నిర్వహించే ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి 12 వ తేదీన ఎన్నికల సామాగ్రి అందించడానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భూపాలపల్లి నియోజక వర్గ వ్యాప్తంగా 317 పోలింగ్ కేంద్రాలు ఎర్పాటు చేసి 30 సెక్టర్లుగా విభజించామన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో 30 కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. అంబేద్కర్ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. ఈవీఎం యంత్రాలు, పోలింగ్ సామాగ్రి పంపిణీ సక్రమంగా చేపట్టాలన్నారు. పోలింగ్ సమయంలో సమస్యలు ఎదురైతే సెక్టార్ అధికారులు రిజర్వ్ ఈవీఎం యంత్రాలతో భర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ వాహనాల్లో పటిష్ట పోలీస్ భద్రత మధ్య ఈవీఎం యంత్రాల, పోలింగ్ సామాగ్రి తరలింపు చేపట్టాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ రోజు మున్సిపల్ సిబ్బంది అందుబాటులో ఉండాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మంగిలాల్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, తహసిల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక మోదీ ప్రభుత్వాన్ని ఓడించాలి

- కడియం కావ్యను అధిక మెజారిటీతో గెలిపించాలి
- ఇండియా కూటమి నాయకులు రాజ్ కుమార్, గాజర్ల అశోక్, బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి

రైతు వ్యతిరేక మోదీ ప్రభుత్వాన్ని ఓడించాలని, ఇండియా కూటమి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను అధిక మెజారిటీతో గెలిపించాలని ఇండియా కూటమి నాయకులు ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దేశంలో మోడీ 10 సంవత్సరాలు దేశానికి చేసిందేమీ లేదని అన్నారు. మళ్లీ మూడోసారి అధికారంలోకి రావడం కోసం మతతత్వ విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజలను మోసం చేస్తున్నాడని ఆరోపించారు. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను మోదీ నిర్వీర్యం చేశాడని కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ ఆదాని, అంబానీలకు దారాదత్తం చేస్తున్నాడని మండిపడ్డారు. పది సంవత్సరాల్లో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పి ఏ ఒక్కరికి ఉద్యోగం ఇవ్వ లేదని దేశంలో యువత నిరుద్యోగంతో మగ్గిపోతున్నారని వివరించారు. రాష్ట్ర విభజన హామీలను కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని, మోడీ ప్రభుత్వం బడ్జెట్లో రూపాయి కేటాయించలేదని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఏ ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హెూదా కల్పించలేదని, కేంద్ర విద్యాలయాలు ఏర్పాటు చేయలేదని అన్నారు. బిజెపి 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను మార్చే అవకాశం ఉందని తెలిపారు. బీజేపీ విష కౌగిలి నుండి దేశాన్ని రక్షించాలంటే ఇండియా కూటమి గెలవాలని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, జిల్లా నాయకులు అప్పం కిషన్, జన సమితి జిల్లా అధ్యక్షుడు రత్నం కిరణ్, సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గట్టయ్య, కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు సతీష్, వేముల శ్రీకాంత్, జోసఫ్, సీపీఐ(ఎం) నాయకులు కె రాజయ్య, రాజయ్య, రమేష్ పాల్గొన్నారు.



గణపురం : జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ బీజేపిని గద్దె దింపి మోడీ సర్కార్ కు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఇండియా కూటమి నాయకులు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్, సిపిఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు, సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేపాక రాజేందర్ స్థానిక నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు దేశంలోని 26 పార్టీలు ఇండియా కూటమిగా ఏర్పడి ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేస్తున్నాయని అన్నారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కడియం కావ్యను మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం కూటమి గ్యారెంటీ గోడ పత్రికలు ఆవిష్కరించారు. వైస్ ఎంపీపీ విడదినేని అశోక్,కో ఆప్షన్ సభ్యులు చోటేమియా, సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ నాయకులు నారాయణగౌడ్, రాజయ్య, గంగాధర్ రావు, సీపీఐ, సీపీఐ(ఎం) నాయకులు ఉన్నారు.

'ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దాం'

గోవిందరావుపేట :

మతతత్వ బీజేపిని పార్లమెంటు ఎన్నికల్లో ఓడించి దేశంలో ప్రజా స్వామ్యాన్ని పరిరక్షిద్దామని ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ఓబీసీ, టిపిసిసి ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ కోఆర్డి నేటర్ కత్తి వెంకటస్వామి అన్నారు. మంగళవారం మండలం లోని పస్రా గ్రామంలో సీపీఐ(ఎం) కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు బి రెడ్డి సాంబశివ అధ్యక్షతన ప్రెస్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించార . కత్తి వెంకటస్వామి హాజరై మాట్లాడారు. ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోను అమలు పరిచి తీరుతుందని అన్నారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారన్న ఆశాభవాన్ని వ్యక్తం చేశారు. సీపీఐ(ఎం) తో కలిసి బిజెపిని ఓడించేందుకు కృషి చేద్దామని



బలరాం నాయక్‌ను మెజారిటీతో గెలిపించుకుందామని అన్నారు. మోడీకి ఎలక్ట్రికల్ బాండ్ల సేకరణలో జైలు శిక్ష తప్పదని అన్నారు. అనంతరం టిపిసిసి మహబూబాద్ పార్లమెంట్ ఎలక్షన్ కోఆర్డినేటర్‌గా ఎస్ నాగేశ్వరరావు టిపిసిసి మహబూబాద్ పార్లమెంట్ ఎలక్షన్ కోఆర్డినేటర్‌గా మండలానికి చెందిన సురపనేని నాగేశ్వరరావు నియమిస్తున్నట్లు పత్రాన్ని నాగేశ్వరరావుకు అందించారు.

' బీజేపీ ఓడించేందుకే..'

భారత ప్రధానికానికి అత్యంత ప్రమాదకరమైన బీజేపీని ఓడించేందుకే ఇండియా కూటమి ద్వారా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నామని ఇది పార్టీ కేంద్ర కమిటీ నిర్ణయమని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. మతోన్మాదాన్ని రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలనుకుంటున్న కేడి ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో గుణపాఠం తప్పదని అన్నారు. మోడీని బీజేపీ పార్టీని ఇటీవల నిర్మించిన బాల రాముడు కూడా కాపాడలేదని ప్రజల తీర్పు స్పష్టంగా వస్తుందని అన్నారు.

రేగొండ :

రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు దేశంలో ఇండియా కూటమి గెలిపించాలని కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు, సిపిఐ జిల్లా కార్యదర్శి కొరివి రాజకుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మిత్ర పక్షల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. అయోధ్యలోనే కాకుండా తెలంగాణ భద్రాచలంలో కూడా శ్రీరాముడు ఉన్నాడని, ఇక్కడ ఎందుకు నిధులు ఇవ్వ డం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఉనికి కోల్పోయిందన్నారు. కడియం కావ ను లక్ష మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు అప్పం కిషన్, మేకల బిక్షపతి, మైస బిక్షపతి, గునిగంటి రమేష్, సిపిఐ నాయకులు దేవేందర్, సిపిఎం నాయకులు పెంట రవి, మాజీ ఉపసర్పంచ్ గండి తిరుపతిగౌడ్ పాల్గొన్నారు.

గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం

నవతెలంగాణ - ములుగు



జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొండం రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ములుగు మండలం దేవనగర్ లో మంత్రి సీతక్క ఆదేశాలతో రాహుల్ గాంధీ ప్రధాని అవడమే లక్ష్యంగా, మహబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ గెలుపే లక్ష్యంగా ఇంటింటి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. మహబూబ్ బాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలాగే ఆగస్టు 15 వరకు రూ.2లక్షల రైతు రుణమాఫీ చేస్తామని అన్నారు. పోరిక బలరాంనాయక్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కొండా రవీందర్ రెడ్డి , గ్రామ పార్టీ అధ్యక్షుడు సలుగు సంతోష్ , మాజీ ఉపసర్పంచ్ వజ్జా శ్రీనివాస్ గావాని ప్రకాష్, సిలుగు వెంకట మల్లు, తదితర నాయకులు పాల్గొన్నారు.

పనికి తగిన వేతనమివ్వాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-చిట్యాల:



ఉపాధి హామీ కూలీలకు పనికి తగిన వేతనం ఇవ్వా లని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతల రంజిత్ అన్నారు. మంగళవారం మండలం లోని కైలాపూర్ శాంతినగర్ గ్రామస్తులు రాయ చెరువులో ఉపాధి హామీ పనిచేస్తున్న కూలీలను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. పార్టీ మం డల కార్యదర్శి చింతల రజనీ కాంత్ మాట్లాడుతూ.. వేసవి తీవ్రత దృష్ట్యా కూలీలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రానున్న ఎంపీ ఎలక్షన్లో బిజెపిని ఓడించి వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. డివైఎఫ్ఐ మండల కార్యదర్శి భూక్యా నవీన్, పార్లపల్లి సమ్మయ్య సారయ్య పాల్గొన్నారు.

రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి...

జిల్లా అదనపు కలెక్టర్ కె వెంకటేశ్వర్లు

వాతావరణశాఖ సూచన మేరకు రానున్న మూడు రోజుల పాటు అకాల వర్షాలు ఉన్నాయన్న నేపథ్యంలో రైతులు ధాన్యం రాసులు తడవ కుండా భద్రపరచాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళ వారం గణపురం మండలంలోని చెల్పూర్, గొల్లపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా రైతులుటార్పాలియన్స్ తో కప్పి ఉంచాలన్నారు. పీపీసీ కేంద్రాల ఇన్‌ఛార్జ్‌లకు, రైతులకు ధాన్యం తడవకుండా చేపట్టాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఓపిఎంఎస్ చేసిన ప్రకారం రైస్ మిల్లర్ల కేటాయింపు చేసిన ప్రకారం రైస్ మిల్లులకు తూకం పూర్తి చేసిన ధాన్యపు బస్తాలను రవాణా చేయాలని ఆదేశించారు.

70 లీటర్ల గ్లైసిల్ గడ్డి మందు స్వాధీనం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద మహదేవపూర్ సీఐ బి.రాజేశ్వరరావు భవాని సేన్ ఎస్ఐ కాళేశ్వరం, మహదేవపూర్ అగ్రికల్చర్ ఆఫీసర్ అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం వాహనాల తనిఖీ చేపట్టారు. మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా సిరొంచ తాలూకా పోచంపల్లికి చెందిన చల్ల మహేష్ ప్రభుత్వం అనుమతి పత్రాలు, రసీదులు లేకుండా 70 లీటర్ల గ్లైసిల్ గడ్డి మందును కాలేశ్వరం మీదుగా మహదేవ్ పూర్ చుట్టుపక్కల ప్రాంతాలకు తరలిస్తుండగా పట్టుబడ్డాడు. ఆయన నుంచి 70 లీటర్ల గ్లైసిల్ గడ్డి మందును స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

ఓటు వేయడం ప్రతి ఒక్కరి బాధ్యత

జిల్లా స్వీప్ నోడల్ అధికారి, డిఆర్డిఓ ఏ శ్రీనివాస్ కుమార్

నవతెలంగాణ - ములుగు

గొప్ప ప్రజాస్వామ్య దేశంగా రూపు దిద్దుకోవాలంటే ఓటు ద్వారానే సాధించగలరని అందుకే ఓటు వేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా స్వీప్ నోడల్ అధికారి, డిఆర్డిఓ ఏ శ్రీనివాస్ కుమార్ తెలిపారు. స్వీప్ అవగాహన కార్యక్రమాలలో భాగంగా మంగళవారం ములుగు, పస్రా కూరగాయల మార్కెట్, వివిధ ప్రాంతాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించి వారికి నినాదాల కరపత్రాలను అందజేశారు. 'నేను కూరగా యలు అమ్ముతాను- కానీ నా ఓటు అమ్ముకోను', నేను టీ అమ్ముతాను కానీ నా ఓటు అమ్ముకోను'. 'నేను చేపలు అమ్ముతాను కానీ నా ఓటు అమ్ముకోను', 'నేను పండ్లు అమ్ముతాను గాని నా ఓటు అమ్ముకోను.' అనే కరపత్రాలు అందజేశారు. ములుగు జిల్లాలో వివిధ మండలాలలో ర్యాలీలు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ములుగు జిల్లా ఓటు శాతాన్ని పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎం సతీష్, గోవిందరావుపేట్ ఎంపీడీవో, ఏపీవో, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లకు అవగాహనా...

గోవిందరావుపేట : మండలంలోని పస్రా గ్రామంలో ఓటర్లకు అవగాహన కార్యక్రమాన్ని ఎంపీడీవో జవహర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. మేము ఓట్లు అమ్ముకోము టీ మాత్రమే అమ్ముకుంటాము అంటూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ, డిపిఓ శ్రీనివాస్ పలు టి దుకాణాలు కూరగాయలు అమ్మే వారికి ఓటు ప్రాముఖ్యతను వివరించారు. ఎంపీఓ సాజిదా బేగం, కార్యదర్శి శరత్ బాబు, ఈజీఎస్ ఏపీవో ప్రసూనారాణి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నల్లాని అరుణ-తిరుపతితోపాటు బీఆర్ఎస్ నాయకులు మంగళవారం భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో దౌడు రమేష్, భూక్య వెంకట్ రామ్, బండి భద్రయ్య, చంద్రమౌళి, మల్లయ్య, ముక్తేశ్వర్, కట్టమల్లు ఉన్నారు.

108 నూతన టెక్నాలజీ పై అవగాహన

డిస్ట్రిక్ట్ మేనేజర్ మెరుగు నరేష్

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని ఒడితల పిహెచ్‌సిలో ఆశ, ఏఎన్ఎంలతో కలిసి మంగళవారం 108 డిస్ట్రిక్ట్ మేనేజర్ మెరుగు నరేష్ ఆధ్వర్యంలో 108 నియానటల్, అంబులెన్స్ వినియోగం పట్ల అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 108 నియానటల్ అంబులెన్స్ ని అప్పుడే పుట్టినటువంటి పిల్లల నుండి మూడు సంవత్సరాల పిల్లల వరకి ఏ విధంగా ఉపయోగించుకోవాలో వివరించారు. అత్యాధునిక పరికరాల టెక్నాలజీ గురించి అవగాహన కల్పించారు. 108, 102 సేవలు ఉపయోగించుకోవాలని అవగాహన కల్పించారు. వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ దేవేందర్, పైలట్ రియాజ్, సత్యం ఆశాస్ ఎన్ నేమ్స్ మెడికల్ ఆఫీసర్స్ , నవత హెచ్ ఈ ఓ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ - తాడ్వాయి

మండలంలోని దట్టమైన అడవి ప్రాంతంలో ఉన్న ఆదివాసి గ్రామమైన లింగాల గ్రామపంచాయతీలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మాజీ మండల ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీపీ పాయం నర్సింగరావు ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోతు కవితను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విస్తతంగా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు, తాగు, సాగు నీరు, రైతులకు రుణమాఫీ రూ.500బోనస్ తదితర హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఊకే జగన్, చెన్నూరి వెంకన్న, జన్ను ప్రశాంత్, ఊకే రమేష్, పాయం లక్ష్మీనారాయణ, ఊకే కాంతారావు, పెండకట్ల కష్ణ, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీ ఆధ్వర్యంలో తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని కాలేశ్వరం అంతర్రాష్ట్రచెక్ పోస్ట్ వద్దమంగళవారం కాటారం డిఎస్పి గడ్డం రామోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా డబ్బు మద్యం ఇతర అసాంఘిక శక్తులు రాకపోకల కొనసాగిస్తున్నాయన్న సమాచారం మేరకు తనిఖీలు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు. రెండు రోజుల క్రితం సుమారు రెండు లక్షల 94వేల 300 ఎలాంటి అనుమతి లేకుండాతీసుకు వస్తున్న డబ్బులను స్వాధీనం చేసుకున్నామన్నారు. మంగళవారం అనుమతి లేని గడ్డి మందును స్వాధీనం చేసుకున్నామన్నారు. డీఎస్పీ వెంట మహదేవపూర్ సిఐ రాజేశ్వరావు, కాళేశ్వరం ఎస్సై భవాని సేన్, తదితరులు ఉన్నారు.

మోడల్ పోలింగ్ స్టేషన్‌గా పస్రా : డీఆర్‌డీఓ, డీపీఓ

నవతెలంగాణ-గోవిందరావుపేట



మోడల్ పోలింగ్ స్టేషన్ గా పసర పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని గుర్తించినట్లు డిఆర్‌డిఓ, డిపిఓ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన డిపిఓ శ్రీనివాస్ పస్రా పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని మోడల్ పోలింగ్ కేంద్రంగా గుర్తించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లా డుతూ ఓటర్లకు అవసరమైన మౌలిక సదుపా యాలను సమకూర్చాలని కార్యదర్శి శరత్ బాబు ను ఆదేశించారు. ఓటర్లకు అవసరమైన ఎండ నుండి తట్టుకునే విధంగా నీడ, త్రాగునీరు ఏర్పాటు చేయాలని సూచించారు. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు అధికారులు కృషి చేయాలని సూచిం చారు. ఓటు విలువ ప్రజలకు తెలియపర చాలని అన్నారు. అధిక సంఖ్యలో ఓటు వినియోగంలో పాల్గొనే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జవహర్ రెడ్డి, ఎంపీ ఓ సాజిదా బేగం ఈజీఎస్ ఏపీఓ ప్రసూనరాణి పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కాలనీ వాసులకు అవగాహన

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జిల్లాలో బాలల హక్కుల రక్షణ, పరిరక్షణ కొరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 అందిస్తున్న సేవలపై చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ కళావతి జిల్లా కేంద్రంలోని కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు చేయడం, బాలలపై లైంగిక వేధింపులకు పాల్పడడం, అక్రమ దత్తతలు, బాలలను హింసించడం వల్ల ఎదురయ్యే చట్ట పరమైన శిక్షల గురించి వివరించారు. బాలల ప్రవర్తనపై తల్లిదండ్రులు దష్టి పెట్టి వారిలో వస్తున్న మార్పులను గమనించాలని, బాలలు చెడు మార్గం వైపు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. బాలల సమస్యలను చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేసి తెలపాలని, సమాచారం తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని కళావతి అన్నారు.

పోలింగ్ కేంద్రాలను అధికారి పరిశీలించిన

నవతెలంగాణ-గణపురం

త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాల లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను ఎంసిసి నోడల్ ఆఫీసర్, డిఆర్‌డిఓ నరేష్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. మంచినీటి సౌకర్యం తదితర వాటిని పరిశీలించారు.పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు , ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఎస్పిఎం డిస్టిక్ కోఆర్డినేటర్ వెంకటేష్, ఎస్ఆర్ఎం కోఆర్డినేటర్ నితిన్ ఏపీవో ఇన్చార్జ్ రాజు, టెక్నికల్ అసిస్టెంట్ శ్రవణ్ తదితరులు ఉన్నారు.

నగదు చెల్లింపులో సమస్యలు ఉండొద్దు : డీఆర్‌డీఓ

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఉపాధి కూలీల నగదు చెల్లింపులో తపాలా కార్యాలయంలో ఎలాంటి సమస్యలు ఉండరాదని డిఆర్డిఓ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని పస్రా గ్రామంలో తపాలా కార్యాలయాన్ని శ్రీనివాస్ సందర్శించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కూలీలకు తపాలా అధికారులు అవసరమైన సలహాలు సూచనలు చేస్తూ చెల్లింపులలో జాప్యం లేకుండా చూడాలని అన్నారు. గతంలో జరిగిన కూలీ డబ్బులు చెల్లింపుల రికార్డులను పరిశీలించారు. ముందు ముందు కూడా కూలీలకు నగదు తీసుకునే విషయంలో పూర్తిస్థాయిలో సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో ప్రసూనారాణి, తపాలా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ఏటూరు నాగారం మండల కేంద్రంలోని జాతీయ రహదారి హైవే ట్రీట్ల్ సమీపంలో సోమవారం అర్ధరాత్రి చెరుకుల రవికుమార్(38) రోడ్డు ప్రమాదంకు గురై మృతి చెందాడు. ఎస్సై కృష్ణ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని ఎలిశెట్టిపల్లి గ్రామానికి చెందిన రవికుమార్ మండల కేంద్రంలోని ఒక హాస్టల్లో వర్కర్‌గా పని చేస్తున్నాడు. తన ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళు తుండగా ఎదురుగా వచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది. దీంతో అతని తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి భార్య సుమలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పనిని బట్టి పారితోషకం : డీఎంహెచ్‌ఓ

నవతెలంగాణ-వాజేడు

జాతీయ ఆరోగ్య కార్యక్రమాల సేవలను ఆశాలు తమకు అందించాలని డీఎంహెచ్ఓ అలెం అప్పయ్య తెలిపారు. ఆశాలు అందించిన సేవలను బట్టి వారికి పారితోషక కేటాయింపులు సంబంధిత ఏఎన్ఎం ద్వారా నిర్ణయించబడుతుందని తెలిపారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందికి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ప్రతి ఒక్క ఆశ కార్యకర్త లు ప్రతి గర్భిణి వివరాలను ఏఎన్ఎంకు అందించాలన్నారు. త్వరిత గతిన రిజిస్ట్రేషన్ చేయించాలని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను ప్రోత్స హించాలన్నారు. వైద్య సిబ్బంది నిబద్ధతతో పని చేయాలని జిల్లాను రాష్ట్రంలో ముందువరుసలో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రాహుల్ పుంజానియా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం సిబ్బంది డెమో తిరుపతయ్య, డీపీఓ సలిత, హెల్త్ ఎడ్యుకేటర్ అరుణ, హెల్త్ సూపర్వైజర్స్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

కవితక్కను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

మహబూబాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కవితక్కను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. మంగళ వారం మండలంలోని ముత్తాపురం గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ విస్తత ఎన్నికల ప్రచారం చేపట్టారు. కేసీఆర్ సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. ప్రజా సమస్యలను పార్లమెంట్‌లో వినిపించే సత్తా బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉందని అన్నారు. గత ఎంపీగా అనుభవమున్న కవితక్క మళ్లీ ఎంపీగా పార్లమెంటులో అడుగు పెడితే అభివద్ధి పథలో ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ నాయకులు బూర సురేందర్, ఎంపీటీసీలు వెలిశాల స్వరూప, లావుడియా రామచంద్రనాయక్, స్థానిక టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పాయం సమ్మయ్య ,వంక లక్ష్మణ్, పస్రా గ్రామ అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాస్ చారి, కొండి రమేష్, తదితరులుపాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-మహదేవపూర్

కన్నెపల్లిలో మంగళవారం ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. మాజీ సర్పంచ్ ముల్కల్ల శోభ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లోకుల పోసక్క ఆధ్వర్యంలో మజ్జిక ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీక్రిష్ణను అత్యధిక మెజారిటీతో గెలిపించుకో వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం లో మాజీ సర్పంచ్ ముల్కల్ల శోభ రవీందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బుర్రి పోచం, మాజీ వార్డ్ సభ్యులు ముల్కల కత్తరశాల, మాజీ వార్డు సభ్యులు ముల్కల్ల బాపు రెడ్డి, యూత్ నాయకులు ముల్కల్ల మనోజ్ రెడ్డి, దాసరి కుమార్,ముల్కల్ల శ్రవణ్,తాజ్ కిరణ్, పెద్ది శంకర్, తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై వ్యవసాయ పరికరాలు మంజూరు చేయాలి

నాసిరెడ్డి సాంబశివరెడ్డీ

నవతెలంగాణ-మంగపేట

సార్వత్రిక ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు, వ్యవసాయ ఉపకరణాలను మంజూరు చేయాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారం కోసం మంగళవారం మండలానికి వచ్చిన నాగేశ్వర్ రావును కలిసి విన్నవించారు. మిర్చి రైతుల కోసం ఉద్యాన శాఖ ద్వారా ప్రత్యేక పథకాలను అమలు చేయాలని కోరారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు వ్యవసాయ రంగం మరియు అనుబంధ రంగాలలో వ్యవసాయంత్ర పరికరాలకు మరియు ఉపకరణాలకు సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహించారని అదే విధానాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్పందించిన మంత్రి ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత వివిధ పథకాల కింద రైతులకు ఆర్థిక సాయం అందించేందుకు పలు పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, పలువురు స్థానిక కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

బడుగు,బలహీన వర్గాలకు భరోసా కాంగ్రెస్

శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు



కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బడుగు,బలహీన వర్గాలకు భరోసా ఇచ్చేది కాంగ్రెస్ పార్టీని,కేంద్రంలో అధికారంలోకి రాగానే ఐదు న్యాయ గ్యారంటీలు అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర ఐటీ, పరిశ్ర మల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు.పార్లమెంటు ఎన్నికల ప్రచారం లో భాగంగా పెద్దపల్లి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ చేతిగుర్తుకు ఓటువేసి గెలిపించాలని మంథని నియోజకవర్గంలో చెరువుల ఉన్న ఉపాధి హామీ కూలీలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ,అరటి పండ్లు పంపి ణీ చేసి మాట్లాడారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.400,పని దినాలు పెంచడం గ్యారెంటీ అన్నారు. ఎన్నికలు కోడ్ తరువాత రూ.2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేయడం జరుగుతుందన్నారు. సోనియా గాంధీ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా 5 న్యాయ గ్యారంటీలను ప్రవేశపెట్టడం జరిగిందని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పంటకు కనీస మద్దతు ధర, ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.400 పెంపు, ప్రతి పేద కుటుంబ మహిళకు ఏటా రూ.లక్ష, ఆరోగ్య బీమా రూ.25 లక్షలు, యువతకు 30 లక్షల ఉద్యోగలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫోటోగ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షులుగా చింతల రమేష్ ఎన్నిక

నవతెలంగాణ-చిట్యాల



ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ చిట్యాల మండల యూనియన్ అధ్యక్షులుగా చిట్యాల మండల కేంద్రానికి చెందిన చింతల రమేష్ ముదిరాజ్ వరు సగా15వ సారి ఎన్నికయ్యారు. ఆదివారం రేగొండ మండలంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నికలను నిర్వహించారు. గతంలో 14 సార్లు వరుసగా ఏకగ్రీవంగా ఎన్నికైన రమేష్ ఎన్నికల అధి కారిగా వ్యవహరించిన మేరుగు మహేందర్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో 15వ సారి తిరిగి ఆయనే అధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల ఫోటోగ్రా ఫర్స్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. రమేష్ ముదిరాజ్ పుట్టిన రోజు కూడా కలిసి రావడంతో సమిష్టిగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా చింతల రమేష్‌ముదిరాజ్ మాట్లా డుతూ... ఫోటోగ్రాఫర్ల సమస్యలను ఎప్పటికప్పటికీ పరిష్కరిస్తూ వారి అభ్యున్నతి కోసం కషి చేస్తానని తెలిపారు. నూతన కమిటీ ఉపాధ్యక్షులుగా బండి రాజు, ప్రధాన కార్యదర్శిగా కట్కూరి రమేష్, కోశాధి కారిగా మాచర్ల సంజీవ్, భయగాన సందీప్, ప్రచార కార్యదర్శిగా సరి గొమ్ముల రాజేందర్.స్పెషల్ టీం నాయకులుగా కట్కూరి రమేష్, టేకు రవి, కొల్లూరి అశోక్, బాబా రాజు నరేందుల రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుల్ల రవితేజ, నరేందర్ సతీష్, కిరణ్, శివా రాజు నోముల రాజు నరేష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

ఆహ్వానించిన మంత్రి శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు/మహదేవపూర్

మంథని,కాటారం రెండు డివిజన్ లలోని మల్హర్, కాటారం, మహదేవపూర్, రామగిరి తదితర మండలాల్లో నుంచి బిఆర్ఎస్, బిజెపి, బీఎస్పీ నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరారు. వారికి మంత్రి దుద్దిళ్ల శ్రీదర్‌బాబు కాంగ్రెస్ కండువాలు కప్పి సాధా రణంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరినవారిలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ మాజీ డైరెక్టర్ గుడిసె గట్టయ్య యాదవ్, బిఎస్పీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి అట్టెం రమేష్, గుగ్గిళ్ల రాజ్ కుమార్,రమిల్ల రాకేష్, కందుగుల రాజన్న, అనిల్, మహేష్, సాగర్,శ్రీకాంత్, సుధాకర్ గౌడ్,మహేష్ గౌడ్,రాజు, రమేష్, సదానందం, రోహిత్,నరసయ్య, రాజమల్లు, నాగరాజు తోపాటు దాదాపు 200 మంది చేరారు. వారికి మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వా నించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు పెద్దపల్లి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ గెలుపు కోసం కష్టపడాలని పిలు పుని చ్చారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నమ్మొద్దు

కాకులమర్రి లక్ష్మణ్ రావు

నవతెలంగాణ-మంగపేట

ఓట్ల కోసం మోస పూరిత హామీలను గుమ్మరిస్తూ కల్లబొల్లి మాట లు చెబుతున్న కాంగ్రెస్ పార్టీని నమ్మొద్దని బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌రావు అన్నారు. మంగళవారం మండలానికి వచ్చిన ఆయన మండల శాఖ అధ్యక్షుడు కుడుములు లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో గడప గడపకు తిరు గుతూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మలోత్ కవితను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. హామీల ముసుగులో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తోందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు రైతులకు రుణమాఫీ చేస్తాను అని చెప్పి ఇప్పుడు మాట మార్చారని, క్వింటా వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తానని ఇప్పటి వరకు ఇవ్వలేదని గుర్తు చేశారు. ఆరు గ్యారెంటీలతో అధికారం చేపట్టి ఒక గ్యారెంటీ కూడా అమలు చేయలేదని విమర్శించారు. ఉద్యమ స్పూర్తి కలిగిన బిఆర్ఎస్ పార్టీ మాత్రమే ప్రజా సంక్షేమ పాలన చేస్తుందని కావున 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కవితను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. వారి వెంట మల్లూర్ దేవస్థాన రినొవేషన్ కమిటి చైర్మన్ నూతిలకంటి ముకుందం, పిఏసిఎస్ చైర్మన్ తోట రమేష్, జిల్లా నాయకులు, కాకులమర్రి ప్రదీప్ రావు, తాటి కష్ణ, సీనియర్ నాయకులు, ఆళ్ల జనార్దన్, కోరం నర్సిం హులు, చిన్నదర్ చక్రధర్, తదితరులు ఉన్నారు.

'కొప్పుల ఈశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి'

నవతెలంగాణ-మల్హర్‌రావు

పెద్దపల్లి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ రామారావు, మాజీ జెడ్పిటిసి గోనె శ్రీనివాసరావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో పలు చెరువుల్లో ఉపాధిహామీ పనులు చేస్తున్న ఉపాది కూలీల వద్దకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్నికలు వస్తేనే కాంగ్రెసోళ్లకు పథకాలు గుర్తుకొస్తాయని, ఎన్నికల తర్వాత వాటి అమలును దాటవేస్తారని, అసెంబ్లీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఇంతవరకు ఎందుకు చేయలేదో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం ఇచ్చి అరిగోస పడుతున్నామని, మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేస్తే ఆగమైపోతామని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఆశీర్వదించాలని, గతంలో మంత్రిగా ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు చేశారన్నారు. సర్పంచ్‌ల ఫోరమ్ మాజీ అధ్యక్షుడు సిద్ధి లింగయ్య, యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్,దేవర్నెని రాజేశ్వర్ రావు, యదగిరిరావు, తాజొద్దీన్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

కొప్పుల ఈశ్వర్‌ను ఆదరించాలి

మహదేవపూర్ :

మండల కేంద్రంలోని మంగళవారం వారసంతలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా విస్తత ప్రచారం నిర్వహించారు. ఈశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని శ్రీనివాస రావు అన్నారు. తెలంగాణ భవిష్యత్తును నిర్ణయించేవి ఈ ఎన్నికలనీ, ఓటు వేసేటప్పుడు ఆలోచించివేయాలని, ఆరు గ్యారంటీల అబద్ధాలతో అధికారంలోకి వచ్చి,మళ్లీ ప్రజల్ని మోసం చేసి ఎన్నికల్లో గెలువాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు అన్నారు. బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు లింగాల రామయ్య,మాజీ ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, ప్యాక్స్ డైరెక్టర్లు తోట సుధాకర్,ఇబ్రహీం, మండల నాయకులు అన్నమనేని అరుణ, చాకినారపు చందు, చింతకుంట్ల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ నుండి 250 మంది కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-మహదేవపూర్

మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు సమక్షంలో మంగళవారం మహదేవ్‌పూర్, మహాముత్తారం కాటారం, మంథని నియోజకవర్గానికి చెందిన బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) ముఖ్య నాయకులు, కార్యకర్తలు 250 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి శ్రీధర్ బాబు వారి నివాసంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ... రాజ్యాంగాన్ని కాపాడే శక్తి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. బీజేపీ రాజ్యాంగం స్ఫూర్తి ని పక్కన పెట్టాలని చూస్తున్నదన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ కష్ణను ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బహుజన సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

మతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ -తాడ్వాయి

మండల కేంద్రంలోని భూపతి ధనలక్ష్మి అనారోగ్యంతో మతిచెందగా వారి దశ దినకర్మకు వారి కుమారుడు భూపతి శంకర్ క్లాస్ మెంట్స్ (పూర్వ విద్యార్థులు) కలిసి 7100 ఆర్థిక సహాయం అందించారు. శంకర్ కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు. తమ క్లాస్మేట్ శంకర్ తల్లి వియోగంతో బాధలో ఉండగా ప్రామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండూరి శ్రీదేవి నరేష్, తడక సుమన్, పల్లెర్ల ధర్మేందర్, దేవరకొండ రాజు, అపాజి తిరుపతి, బెల్లంకొండ నరేష్, ఎస్ డి కాజా పాషా అల్లే కష్ణవేణి కవిత విజయలక్ష్మి పాయం లలిత పిన్నోజు సరిత, మతి రాలి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
బుధవారం | మే 8, 2024 | www.navatelangana.com

ఈవీఎంల కమిషనింగ్ పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

లోక్‌సభ ఎన్నికల సందర్భంగా గత మూడు రోజుల నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వరంగల్ పార్లమెంట్ పరిధిలోని వరంగల్ జిల్లాకు సంబంధించిన వర్ధన్నపేట,వరంగల్ తూర్పు నియోజకవర్గాల ఈవీఎంల కమిషనింగ్ మంగళవారం పూర్తయిందని, పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయింపులు జరిగి, పరిశీలించి, ఈవీఎంలను గోదాంలో భద్రపరిచి సీల్ వేయడం జరిగిందన్నారు. ఈవీఎంలు 12వ తేదీన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో సంబంధిత ప్రిసైడింగ్ అధికారులకు ఏఆర్‌ఓలు అందజేస్తారన్నారు. అదేవిధంగా కమిషనింగ్‌లో గుర్తించిన డిఫెక్టివ్ ఈవీఎంలు,సింబల్ లోడింగ్ యూనిట్లను సంబంధిత అసిస్టెంట్ రిట ర్నింగ్ అధికారుల



నుండి సేకరించి గోదాంలో భద్ర పరచడం జరిగింద ని కలెక్టర్ తెలిపారు. ఈ కార్య క్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో సీదమ్ దత్తు, మహమ్మద్ఇక్బాల్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఈదురు గాలులు, అకాల వర్ష బీభత్సం

గోవిందరావుపేట : ములుగు జిల్లా గోవిందరావుపేట మండల వ్యాప్తంగా ఈదురు గాలులతో కూడిన చిరుజల్లులు పడడంతో లక్నవరం ఆయకట్టు కింద వందలాది ఎకరాల్లో వరి పంట నేల వాలుతోందని, గింజలు రాలిపోతున్నాయని, కోసిన ధాన్యాన్ని ఆరబోసే పరిస్థితులు లేకుండా ఉన్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. వర్షం తగ్గిన వెంటనే సర్వే ప్రారంభించాలని రైతు సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

గణపురం : భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసింది ఈ వర్షం వల్ల కోతకు వచ్చిన వరి పంటలు నేలమట్టమయ్యాయి. ధాన్యం గింజలు నేల రాలిపోయాయి. మామిడి కాయలు నేలరాలాయి. గాలి దుమారానికి అక్కడక్కడ చెట్లు విరిగి రోడ్లపై పడ్డాయి. గణపురం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో చెట్లు నేలకూలాయి. వరి పంటలకు భారీ నష్టం వాటిల్లింది ఇప్పటికే మండలంలో వరి కోతలు ప్రారంభమైనప్పటికీ మరో వారం రోజుల్లో ఊపందుకొనున్నాయి. ప్రస్తుతం వరి పంటలు రైతులకు చేతికందే దశలో ఉండగా భారీ వర్షాలు రైతుల పాలిట శాపంగా మారాయి.

మల్హర్ రావు : మల్హర్‌రావు మండలంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్దయింది. కోతకు వచ్చిన పొలాలు గాలి బీభత్సంతో నేలపాలై తీరని నష్టం మిగిల్చింది. కొయ్యూర్ కొండంపేట, రుద్రారం, ఎడ్లపల్లి, వళ్లెంకుంట, మల్లారం,తాడిచెర్ల,పెద్దతూండ్ల గ్రామాల్లో వర్షం కురిసింది. రైతులు విక్రయించడానికి కల్లాల్లో ఆరబోసిన ధాన్యం కుప్పలు తడిచాయి. గాలి బీభత్సంతో మామిడి తోటల్లో కాయలు నెలరాలాయి.ప్రధాన రహదారులకు ఇరువైపులా చెట్లు విరిగి కరెంట్ తీగలపై పడడంతో విద్యుత్ సరఫరా నిలిపిపోయింది. నష్టపోయిన వరి, మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వేడుకొంటున్నారు.

నర్సంపేట : నర్సంపేట డివిజన్ పరిధి పాకాల, మాధన్నపేట,రంగయ్య చెరువు వంటి ప్రధాన చెరువులతో పాటు కుంటలు,బోరుబావుల కిందసాగుచేసిన యాసంగి వరి పంటలు దెబ్బతిన్నాయి. పాకాల కింద 28 వేల ఎకరాలు, మాధన్న పేట పెద్ద చెరువు కింద 1000 ఎకరాలు, రంగయ్య చెరువు కింద 600 ఎకరాలు వరి సాగు కాగా బోరు బావుల కింద దాదాపు 2వేల ఎకరాలకు పైగా పంట సాగైనట్లు తెలుస్తోంది. మరోవారం రోజుల్లో పంట కోతకు రానుంది. ఇప్పటి వరకు ఎకరాకు రూ.25 వేల పైగా పంటపై పెట్టుబడి పెట్టామని అకాల వర్షం వల్ల పంట దెబ్బతిని నష్టం వాటిల్లజేస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వరంగల్ : వరంగల్ జిల్లాలో ఈదురు గాలుల వర్షంకు మామిడి కాయలు నేలా రాలి మామిడి తోటల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. కాశీబుగ్గ సర్కిల్ పరిసర ప్రాంతంలో డ్రైనేజీ లో మురికి నీరు ముందు కు పోకపోవడంతో వర్షపు రోడ్లపైకి వచ్చి కాశిబుగ్గ సర్కిల్ నుండి వివేకానంద కాలేజీ వరకు వర్షపు నీరు మోకాలు లోతు వరకు నిలవడంతో చెరువును తలపించింది. డి మార్ట్ నుండి పోచమ్మ మైదాన్ జంక్షన్ వరకు మురికి కాలువలో రోడ్లపై నిలిచింది. చర్చిలి, లక్ష్మీగణపతి కాలని, బాలాజీ నగర్ జంక్షన్, వరంగల్ చౌరస్తాలో వర్షపు నీరు రోడ్లపై చేరడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. ఖానాపూర్ చెన్నారావుపేట పర్వతగిరి, రాయపర్తి, గీసుగొండలలో ఉరుములు, మెరుపులు, గాలి దుమారంతో వర్షం కురిసింది.

చెన్నారావుపేట : ఈదురు గాలుల దాటికి విద్యుత్ అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. రెండు గంటల పాటు వర్షం కురవడంతో మామిడి పండ్లు, చిన్న చిన్న రేకుల షెడ్లు లేచిపోయాయి. చెనారావుపేటలో రోడ్డు విస్తరణ పనులు మధ్యంతరంగా నిలిపివేయడంతో వర్షపు నీరు షాపుల్లోకి, ఇండ్లలోకి చేరాయి. ఒకవైపు వర్షం మరోవైపు కంకర్‌తో కూడిన బురద నీరు దానికి తోడు విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో రోడ్లపై ఉన్న దుకాణ, నివాస దారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కాలువలో డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టకపోవడంతో నీరు బయటకు వచ్చే విధంగా సాంకేతికంగా వర దలతో చిన్నపాటి చెరువుల తయారయ్యాయి.

భీమదేవరపల్లి : మండలంలోని మాణిక్యపూర్, వంగర, రంగయ్యపల్లి, గట్ల నర్సింగాపూర్, ముల్కనూర్ గ్రామాల్లో ఈదురుగాలులతో వర్షం పడగా మామిడికాయలు నేలరాలాయి. రైతులు ఆరబోసిన వరి ధాన్యం తడిసి ముద్దయింది. పొలాల్లో ఉన్న పశుగ్రాసం వర్షంతో కూడిన ఈదురు గాలులకు కొట్టుకుపోయింది. అనుకోకుండా ఈదురు గాలుల వర్షం పడటంతో ధాన్యాన్ని కొద్ది సమయంలో కాపాడు కోలేకపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

రాముడు మాటున రాక్షస పాలన

- దాడులు ఊచకోతలకు మోడీ గ్యారెంటీ..
- బీజేపీతో దేశ సమైక్యతకు ముప్పు

నవతెలంగాణ-చెన్నారావుపేట

మోసపూరిత మాటలు కట్టు కథలతో దేశాన్ని పాలిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మహబూబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని క్లస్టర్ ఇన్‌చార్జి నన్నే బోయిన రమేష్, బొంత శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల పరిధిలో వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, సొసైటీ డైరెక్టర్లు, వార్డ్ మెంబర్లుతో సహా వంద మంది కుటుం బాలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బీజేపీ నేతలు అన్నింటికీ మోడీయే గ్యారెంటీ అని ప్రచారం చేస్తున్నారన్నారు.

దేశంలో రాముడు మాటన రాక్షస పాలన కొనసాగుతుందని ఆ ప్రజాస్వామికంగా మనువాదంతో అమలు చేస్తూ తెర లేపుతున్నారని అందుకే మోడీ ఓడిపోవాలి, రాహుల్ రావాలన్నారు. రైతుల పంటలకు మద్దతు ధర అడిగితే దాడులు చేస్తున్నారని చెప్పారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్నారని, అది నెరవేరు లేదన్నారు. కాని కార్పొరేట్లకు రూ 16 లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేశారని విమర్శించారు. ఆదాని అంబానీ ఆస్తులు విపరీతంగా పెరిగాయని అన్నారు. రూ 53 వేల కోట్లు ఉన్న ఆదాని ఆస్తి నేడు 17 లక్షల కోట్లకు ఎలా చేరిందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్,రాష్ట్ర నాయకులు భానోత్ మోహన్ లాల్, పీసీసీ సభ్యులు పెండెం రామ్నాథ్,డిసిసి అధికార ప్రతినిధి తక్కెళ్ళపల్లి రవీంధర్రావు, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు సాదు మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నెక్కొండ : ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సమక్షంలో సూరిపల్లి సొసైటీ చైర్మన్ గంట దామోదర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సింగారపు గీత భాస్కర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సూరిపల్లిలో మంగళవారం జరిగిన సమావేశంలో సొసైటీ చైర్మన్, మాజీ సర్పంచ్‌తోపాటు పలువురు కాంగ్రెస్‌లో చేరారు.

సూరిపల్లి సొసైటీ చైర్మన్ గంట దామోదర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గీతా భాస్కర్, చీకటి మధు, శివరాత్రి సురేష్, రాజు, కనుక నవీన్, గొలుసుల కుమారి, తుమ్మల శ్రీను, సింగం సమ్మయ్య తదితరులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటానని, పార్లమెంట్ ఎన్నికల్లో బలరాం నాయక్ గెలుపు కోసం ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామనంద్, జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ పాకాల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, సూరిపల్లి ఎంపీటీసీ శారద శ్రీనివాస్, నాయకులు కుసుమ చెన్నకేశవులు, చల్ల శ్రీపాల్ రెడ్డి పాల్గొన్నారు.

మంత్రి 'కొండా' వర్సస్ 'రేవూరి'



ఇద్దరి నడుమ చేరికల చిచ్చు..
ఇద్దరి ఫోన్ సంభాషణ
లీక్ వెనుక మతలబు..?
పరకాల కాంగ్రెస్‌లో
గ్రూపులకు ఆజ్యం..!



నవతెలంగాణ-గీసుకొండ

మంత్రి కొండా సురేఖ, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నడుమ అగ్గి రాజుకుంటుంది. కాంగ్రెస్‌లో చేరికలు ఈ ఇద్దరి నడుమ చిచ్చురేపింది. పరకాల నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలకు ఇటీవల తాజా రాజకీయ పరిణామాలు ఆజ్యం పోసుకొంటుందనే చర్చ సాగుతుంది.ఈ పరంపరలో మంగళవారం మంత్రి సురేఖ, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నడుమ సాగిన ఫోన్ సంభాషణ వైరల్‌గా మారి కాంగ్రెస్‌లో దుమారం రేపుతుంది. పార్లమెంటరీ ఎన్నికల ప్రచారం వేడెక్కుతున్న క్రమంలో కాంగ్రెస్‌లో చేరికలు మంత్రి సురేఖ, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిల నడుమ అగాధం సృష్టించిందనే చెప్పాలి. గీసుకొండ మండలానికి చెందిన రడం భరత్‌ను కాంగ్రెస్‌లోకి మంత్రి సురేఖ నేరుగా చేర్చుకోవడం పట్ల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో తన సమ్మతం లేకుండా పార్టీలో చేర్చుకోవడం ఏమిటాని మంత్రి కొండా సురేఖను రేవూరి ప్రశ్నించడం వైరల్ అవుతున్న ఫోన్ సంభాషణ తేటతెల్లం చేస్తుంది. దీనికి బదులుగా మంత్రి సురేఖ తన నియోజకవర్గ పరిధిలోని గ్రేటర్ మున్సిపల్ మేయర్ గుండు సుధారాణి చేరిక విషయాన్ని ఉదహరిస్తూ కాంగ్రెస్‌లో చేరికలు ఇలాగా ఉంటాయనే సంకేతాలు రేవూరికి ఇచ్చినట్లు తెలుస్తుంది. ఏదేమైన పరకాల నియోజకవర్గంలో చేరికల పరంపర కాంగ్రెస్‌లో గ్రూపులకు ఆజ్యం పోసినట్లయిందనే అభిప్రాయం వ్యక్తమౌతుంది. మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌ల నడుమ కొరవడిన సమన్వయ లోపం పార్లమెంట్ ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం లేకపోలేదనే ఆపార్టీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధిష్టానం జోక్యం చేసుకొని సమన్వయంగా ముందుకు సాగేలా చర్యలు చేపట్టాలని కార్యకర్తలు కోరుతున్నారు.